# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంథాల దాసు

తెలంగాణ శనివారం, 06 - సెప్టెంబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 39 పేజీలు 08 వెల : 6/-


# 'కాళేశ్వరం' అవినీతి సిబిఐ తేల్చేనా?

- కేంద్రం అనుమతించేనా?
- 1.27 లక్షల కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి వాసన.. సిబిఐ తేల్చనున్నదా?
- కాళేశ్వరం అవినీతి వాసన రాష్ట్ర మంతటా గుప్పు మంది
- చట్టపరమైన సాక్ష్యాలు ఇంకా అన్వేషణలోనే..
- అనుమానాలు పుష్కలం నిర్ధారణ హుళ్ళుకే?
- విచారణ జరిపిన కమిటీలన్నీ లోపాలను మాత్రమే చూపించాయి
- చట్టపరంగా జరిగిన అవినీతిని నిర్ధారించలేదే?
- సిడబ్ల్యూసి/ఎన్ జి టి/సి ఎ జి/విజిలెన్స్/ఐఐటి - ఎన్ఐటి/ రిపోర్టులన్నీ ఆర్థిక గందరగోళలే ఉన్నా.. అవినీతి లేదన్నారు?
- సిబిఐ /ఈడి విచారణకు సెక్షన్ 5 కొత్త నోటిఫికేషన్ ను కేంద్రం అనుమతిస్తుందా?
- హైకోర్టు/ సుప్రీంకోర్టు ఆదేశాలు అవసరమా?




టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి

కాళేశ్వరం ప్రాజెక్ట్ ఖరీదు 1.27 లక్షల కోట్లు. అందులో టిఆర్ఎస్ ప్రభుత్వం 85.449 కోట్లు, బ్లూఏపిసిఓఎస్/పిఎఫ్ సి/ఆర్ఈసి/ వంటి సంస్థల నుండి రుణాలను బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకోని ప్రాజెక్టు నిర్మాణం చేపట్టింది. ఈ ప్రాజెక్టు పూర్తయిన దశలో ప్రతిపక్షాలు వందల కోట్లు రూపాయల అవినీతి చోటు చేస్తుందని ఆరోపణలను రాష్ట్ర మంత్రుల గుప్పించారు. ఈ మేరకు 2019లో సిడబ్ల్యుసి ఎక్స్పర్ట్ కమిటీ, 2020లో ఎంజిటి, 2022 లో సి ఏ జి,2023 లో తెలంగాణ స్టేట్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ కమిటీ 2024లో రాష్ట్ర హైకోర్టు నియమించిన ఎక్స్పర్ట్ ఐఐటి,ఎన్ ఐ టి కమిటీలన్నీ ప్రాజెక్టును సందర్శించి సమగ్ర విచారణ జరిపాయి, ప్రాజెక్ట్ డిజైన్లలో తప్పులు, అనుమతులలో లోపాలు, ఆర్థిక గందరగోళాలు, ఇంజనీరింగ్‌లో లోపాలు, లీగల్ లొసుగులు, అంటూ నివేదికలు ఇచ్చాయి తప్ప, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారుల అవినీతిని, రాజకీయ నాయకుల అవినీతిని ఎత్తి చూపడం లో విఫలమయ్యాయి. గత రెండు సంవత్సరాలుగా అప్పటి విపక్షాలు, నేటి అధికారపక్ష నాయకులు ఆరోపణలు, ప్రత్యారోపణలతో తెలంగాణ రాష్ట్ర మంత్రులు రాష్ట్రమంతటా నిర్వహించిన సభల్లో ధ్వజ మెత్తాయి. ఒకానొక సమయంలో బిఆర్ఎస్ నాయకత్వానికి అవినీతి ఆరోపణలు సవాలుగా నిలిచాయి. ప్రజాధనాన్ని బిఆర్ఎస్ నాయకులు నొక్కేయడంతో పాటు, బక్షించారన్న అనుమానాలను బలంగా ప్రజల్లో తీసుకుపోవడంలో సఫలీకృతులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్ జూలై 31న తన విచారణ కమిషన్ రిపోర్ట్ ను ప్రభుత్వానికి అందజేసింది. ఇప్పటివరకు విచారణ జరిపిన కమిటీలన్నీ నిర్మాణంలో లోపాలు ఉన్నాయని చెబుతున్నాయి తప్ప, కోట్లాది రూపాయల అవినీతి నిర్ధారణ చేయడంలో దుర్గమయ్యాయి.అందుకోసం తెలంగాణ రాష్ట్ర రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ (కే ఎల్ ఐ పి) అవినీతి అక్రమాలు, మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల,బ్యారేజీల నిర్మాణాలలో చోటు చేసుకున్న లోపాలు, అవినీతిపై సిబిఐతో విచారణ జరిపేందుకు రాష్ట్ర హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ గుప్త 1 సెప్టెంబర్ 2025న జీవోఎంఎస్ 104 ను జారీ చేసింది వన్ టైం రిలాక్సేషన్ ఇస్తూ తెలంగాణ రాష్ట్రంలో సిబిఐ విచారణ చేపట్టేందుకు అధికారాన్ని ఇచ్చింది.. అదేవిధంగా గతంలో బిఆర్ఎస్ (కెసిఆర్) ప్రభుత్వం 30 ఆగస్ట్ 2022 న తెలంగాణ రాష్ట్రంలో సిబిఐ విచారణను నిరోధిస్తూ జారీ చేసిన జి ఓ ఎంఎస్ నెంబర్ 51 ద్వారా సిబిఐకి ఇచ్చిన కాన్సెంట్‌ను ఉపసంపరించుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ పబ్లిక్ సెక్టర్ అండర్ స్టాండింగ్, నాన్ శ్యాల్ ఇన్స్టిట్యూషన్ పై ఎఫ్ సి,ఆర్ ఈ వంటి సంస్థల రుణాలు ఉన్నందున వన్ టైం రిలాక్సేషన్ ప్రత్యేక అనుమతి ఇస్తూ సిబిఐ కాళేశ్వరం ప్రాజెక్టు చోటు చేసుకున్న అవినీతిపై విచారణకు సమ్మతించింది. ఢిల్లీ స్పెషల్ పోలీస్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 1946,సెక్షన్ 6 కింద రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ విచారణకు పూర్తిగా సహకారం అందిస్తామని వివరించింది. ప్రత్యేక కేసులో ఇంట్రెస్ట్ ఇష్యూస్లలో కేంద్ర సంస్థలు పాల్గొన్నప్పుడు కేంద్ర హోమ్ మినిస్టర్ కి సిబిఐ రాష్ట్ర ప్రభుత్వం తెలిపిన నోటిఫికేషన్ తెలుపుతుంది. డి ఎస్ పి ఈ చట్టం సెక్షన్ 5 కింద కేంద్ర ప్రభుత్వం మళ్లీ నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉంది సిబిఐ కేంద్ర హోమ్ మినిస్టర్ అంగీకారం తీసుకోవాల్సిస్తుంది. ఎందుకంటే ప్రాజెక్టులో కేంద్ర ప్రభుత్వానికి చెందిన మూడు సంస్థల రుణాలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో పనిచేసే సంస్థల అధికారులు పాల్పడే అవినీతిపై సిబిఐ రాష్ట్ర ప్రభుత్వం ప్రమేయం లేకుండా నేరుగా

మిగతా 8లో..

## మూడు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

### విద్యారంగంపై ఊహించని రీతిలో పెట్టుబడులు :

### ఐఎస్‌బీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు తెలంగాణ యువ రాష్ట్రం వేగంగా పరుగులు తీస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఆయన గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో మోతిలాల్ ఓస్వాల్ ఎగ్జిక్యూటివ్ సెంటర్ ప్రారంభోత్సవం అనంతరం ప్రసంగించారు. యువ రాష్ట్రం ప్రపంచంతో పోటీ పడుతుందని, రాష్ట్ర అభివృద్ధికి ఐఎస్‌బీ విద్యార్థులు సహకరించాలని డిప్యూటీ సీఎం కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై ఎవరు ఊహించని రీతిలో పెట్టుబడులు పెడుతుందని తెలిపారు. విద్యపై పెట్టుబడి రాష్ట్ర నిర్మాణానికి ఉపయోగపడుతుందని ప్రజా ప్రభుత్వం సంపూర్ణంగా భావిస్తుందని వివరించారు. రాష్ట్ర విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను పూర్తిగా ఉచితంగా అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ప్రారంభిస్తున్నామన్నారు. 25 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్ల పెట్టుబడితో ఒక్కో పాఠశాల నిర్మిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 104 పాఠశాలల నిర్మాణం ప్రారంభించినట్టు వివరించారు. విద్యార్థులు కళాశాల బయటికి వెళ్లగానే ఉద్యోగం పొందేలా స్కిల్ యూనివర్సిటీలో సిలబస్ రూపొందించి అమలు చేస్తున్నట్టు తెలిపారు. స్కిల్ యూనివర్సిటీలో సిలబస్ ఎలా ఉండాలి అనేది పారిశ్రామికవేత్తలతో మాట్లాడి డిజైన్ చేసినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న చాకలి ఐలమ్మ పేరిట మహిళా యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.500 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు తెలిపారు. ఆనంద్ మహీంద్రా వంటి దిగ్గజాన్ని చైర్మన్‌గా నియమించి స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని ఐఎస్‌బీ నిర్వాహకులు స్కిల్ యూనివర్సిటీని, యంగ్ ఇండియా రెసిడెన్షియల్

మిగతా 8లో..

## టీచర్లు బాగా పని చేస్తే మళ్లీ నేనే సిఎం..

- పేదల తలరాతను మార్చేది చదువొక్కటే
- విద్యార్థులకు నమ్మకం కలిగించేలా పనిచేయాలి
- విద్యను వ్యాపారంగా మార్చిన బీఆర్ఎస్
- పిల్లల జీవితాల్లో వెలుగులు నింపేలా టీఈపీ
- ఉత్తమ టీచర్లకు అవార్డుల ప్రదానోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

టీచర్లు బాగా ప నిచేస్తే తాను కూడా కేజ్రీవాల్‌లాగా రెండు మూ డు సార్లు సిఎం అవుతానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో గతం లో కేజ్రీవాల్ రెండోసారి సిఎం కావడానికి ప్రధా న కారణం విద్యావ్యవస్థలో తీసుకొచ్చిన సమూల మార్పులే అని పేర్కొన్నారు. కేజ్రీవాల్ విద్యావ్యవస్థలో తీసుకొచ్చిన మార్పులను ఉపాధ్యాయులు విద్యార్థులకు అందించార ని, మన రాష్ట్రంలో కూ డా టీచర్లు బాగా పనిచేస్తే రెం డోసారి, మూడోసారి ముఖ్యమంత్రి కావాలని తనకు కూడా కొం చెం స్వార్థం ఉందని అన్నారు. టీచర్లే కష్టపడండి నేను సిఎం అవుతా అనట్లేదు మీతో పాటే నే నూ కష్టపడతా అంటూ ఉపాధ్యాయులను ఉద్దేశించి సిఎం వ్యాఖ్యానించారు.తాను ఫామ్‌హౌస్‌లో ప డుకుంటా మళ్లీ సిఎంను చేయండి అనట్లేదని ప రోక్షంగా మాజీ సిఎం కెసిఆర్‌పై విమర్శలు చేశా రు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం శిల్పకళా వేదికలో నిర్వహించిన టీచర్స్ డే కార్యక్రమం కార్యక్రమం ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఉత్త మ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేశారు.

మిగతా 7లో..

## పంజాబ్ లో వరద బీభత్సం.. 37 మంది మృతి



**ఛండీగఢ్:** పంజాబ్‌లో వరద బీభత్సం సృష్టించింది. భారీ వర్షాలు కురవడంతో నదులు, కాలువలు ప్రమాదస్థాయిని దాటి ప్రవహించాయి. వరదలో కొట్టుకొనిపోయి ఇప్పటివరకు 37 మంది మృతి చెందారు. పంజాబ్ పలు గ్రామాలు నీళ్లలో మునిగిపోయాయి. రహదారులన్నీ జలమయంగా మారాయి. పశువులు వరదలలో కొట్టుకొనిపోయి వందల సంఖ్యలో చనిపోయి ఉంటాయని స్థానిక మీడియా వెల్లడించింది. పంజాబ్‌లో 37 ఏళ్ల తర్వాత భారీ వర్షపాతం నమోదైంది. 23 జిల్లాల్లో 1.75 లక్షల హెక్టార్ల పంట నష్టం జరిగింది. పంజాబ్ ప్రభుత్వం రూ.71 కోట్ల తక్షణ సాయం ప్రకటించింది. ఈ నెల 7 వరకు పంజాబ్‌లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించింది. కేంద్రం నుంచి తక్షణమే సహాయం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతోంది.

## మైహోమ్ భుజా లడ్డూ రూ.51 లక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాయదుర్గంలోని మైహోమ్ భుజాలో వినాయకుడి లడ్డూ భారీ ధర పలికింది. గణేష్ లడ్డూ వేలం పాటలో ఇల్లందుకు చెందిన గణేష్ అనే వ్యక్తి రూ.51,77,77కు దక్కించుకున్నాడు. గత సంవత్సరం ఇక్కడ లడ్డూను రూ.29 లక్షల రూపాయలకు దక్కించుకున్నారు. గత సంవత్సరం రంగారెడ్డి జిల్లా బండ్లగూడ జాగీర్‌లోని గణేశ్ లడ్డూ రూ.1.87 కోట్లు రికార్డు ధర పలికిన విషయం విధితమే. కీర్తి రిచ్‌మండ్ విల్లాస్‌లో జరిగిన వేలంపాటలో ఒక కోటి 87 లక్షల రూపాయలకు విల్లాలోని కమ్యూనిటీ వారు వేలంలో దక్కించుకున్నారు. గత సంవత్సరం బాలాపూర్ గణేష్ లడ్డూను కొలను శంకర్ రెడ్డి రూ.30,01000 దక్కించుకున్న విషయం తెలిసిందే.



టైమ్స్ ఆఫ్ వార్త
since: 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా చింతకాని మండలం నాగులవంచ హై స్కూల్ నందు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయు లను ఘనంగా సన్మానించడం జరిగినది .నేరడ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాయల శ్రీనివాసరావు, ప్రైమరీ స్కూలు ఉపాధ్యాయులు కేతేపల్లి లక్ష్మీనరసింహారావు, పందిళ్ళపల్లి హైస్కూల్ ఉపాధ్యాయులు తీర్థాల మహేష్ ,నామవరం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు రాయపూడి నాగమణి, గోవిందపురం ఉపాధ్యాయులు ఇమ్మడిశెట్టి నారాయణరావు సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు ,జిల్లా కౌన్సిల్ మెంబర్స్ ఎనిశెట్టి రాజేశ్వరరావు, వెచ్చా మంగపతి రావు , గౌరవ సలహాదారులు ఎనిశెట్టి వెంకటరాజ కృష్ణారావు, వేములపల్లి సూర్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి చల్లా కృష్ణారావు, కోశాధికారి కొండా దుర్గా శంకర్ ,మండల సంఘ సభ్యులు మైలవరపు రామలింగేశ్వరరావు, గుర్రం శ్రీనివాసరావు, ఆత్మకూరు నాగేశ్వరరావు, దేవిశెట్టి వినోబా ,తేలుకుంట్ల శంకర్రావు, కొత్త మాస్ నరేష్ ,పల్లపూతు వెంకటేశ్వరరావు ,తేలుకుంట్ల జనార్ధన్ ,మురళి ,మిట్టపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బిక్కనూర్ వైద్యాధికారి హేమీమా చెప్పారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఫ్రైడే, డ్రై డే కార్యక్రమలు, ఫీవర్ సర్వే కార్యక్రమం ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. కుళాయిలలో నీటిని నిల్వ ఉంచుకో వద్దని తగు సూచనలు ఇచ్చారు. వ్యాధుల నివారణ కోసం ప్రతి ఒక్కరు పలు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వెంకట్ రమణ, ఏఎన్ఎం, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో రామకృష్ణ మఠం వారి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్

టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి/బిక్కనూర్

కామారెడ్డి పట్టణ కేంద్రంలో భారీ వర్షాధార ప్రభావిత ప్రాంత జి ఆర్ కాలనీలో రామకృష్ణ మఠం వారి ఆధ్వర్యంలో తేదీ 7 సెప్టెంబర్ 2025 ఆదివారం రోజున మధ్యాహ్నం 12:30 గంటలకి మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్టు గ్రామ శ్రీ సేవ వారు తెలియజేశారు. మెడికల్ క్యాంపులో నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు దగ్గు జలుబు మరియు శ్వాసకోస ఇన్ఫెక్షన్లు సంబంధించినటువంటి వాటికి చూడబడును అని నిర్వాహకులు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమాన్ని ఈ కాలనీ మరియు పరిసర ప్రాంతాలలో ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని మనవి చేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అన్ని గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు

టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్



బిక్కనూర్,మండల కేంద్రం పరిధిలో అన్ని గ్రామాల్లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు డాక్టర్, హేమిమా , ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ ఆధ్వర్యంలో పెద్ద మల్లారెడ్డి లో హేమలత, ఏఎన్ఎం ,మరియు ఆశా కార్యకర్తలు కాచాపూర్ లో ఏఎన్ఎం,శ్యామల, ఆశా కార్యకర్తలు, రామేశ్వరం పల్లి లో ఏఎన్ఎం, మాధవి ఆశా బిక్కనూరులో గ్రామంలోని గిద్ద హరిజనవాడలో ఏ ఎన్ ఎం, మంజుల, ఆశా కార్యకర్తలు, మల్లు పల్లి లో ఏఎన్ఎం, యశోద, ఆశా కార్యకర్తలు ఆరోగ్య కొనసాగిస్తున్నారు. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు.

## నేడే గణేష్ నిమజ్జన శోభాయాత్ర...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ సార్వజనిక్ గణేష్ మండలి వినాయక నిమజ్జన శోభాయాత్ర నేడు మధ్యాహ్నం 12:21 నిమిషాలకు శ్రీ చక్రేశ్వర శివాలయం నుండి ప్రారంభం కానుందాని సార్వజనిక్ కమిటీ అధ్యక్షుడు మాసుల్ శ్రీను తెలిపారు.బోధన్ పట్టణంలోని గణేష్ మండళ్ల నిర్వహకులు ఈ విషయాన్ని గమనించాల్సిందిగా ఆయన కోరారు.పట్టణంలోని గణేష్ మండళ్ల నిర్వహకులు తమ తమ వినాయకులను సార్వజనిక్ రథం వెనుక నడిపే విధంగా చూడాలని కోరారు.గణేశుని శోభయాత్రకు పట్టణ ప్రముఖులు,పెద్దలు,అధికారులు,అనదికారులు ,భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ హరికాంత్ చారి,సార్వజనిక్ కమిటి ప్రధాన కార్యదర్శి సందీప్,కోశాధికారి నంద్యాల శ్యామ్ ,ముఖ్య సలహాదారులు బీర్కూర్ శంకర్, రుద్ర సత్యనారాయణ, శంకర్ రెడ్డి,సింగం రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## దేశ రైతాంగానికి ఉరి బిగించే చర్యలను మానుకోవాలి

**కోలేటి నాగేశ్వరరావు.**

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



ఖమ్మం జిల్లా కమిటీ కేంద్ర ప్రభుత్వం పత్తి దిగుమతి పై ఉన్న 11 శాతం పన్ను రద్దు చేయటానికి వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా ఈరోజు చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో ప్రచార ఆందోళన నిర్వహించి వ్యవసాయ అధికారి కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కోలేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం రోజు రైతాంగ ప్రయోజనాలు కాపాడతానని వాగ్దానం చేసి నా నరేంద్ర మోడీ నాలుగు రోజులకే పత్తి రైతాంగం ప్రయోజనాలను పణంగా పెట్టి విదేశీ పత్తి దిగుమతుపై 11% సుంకానీ టెక్స్టైల్ బిల్లు యజమానుల ప్రయోజనాల కోసం మరియు అమెరికన్ కంపెనీల ప్రయోజనాల కోసం రైతులను బలి పశువులుగా మార్చారు. ఈ చర్య వలన టెక్స్టైల్ కంపెనీలు విదేశీపత్తిని దిగుమతి చేసుకొని తమ గోడౌన్ లో నింపుకుంటాయి. మన దేశ పత్తి మార్కెట్లోకి వచ్చే టైంకి ఈ విధంగా విదేశీ పత్తిని దిగుమతి చేసుకోవడం వల్ల మన పత్తి ధరలు పడిపోయి రైతాంగం విపరీతంగా నష్టపోతారు. పెట్టుబడి దారుల ప్రయోజన కోసం తీసుకున్న ఈ చర్య భారత రైతాంగం ప్రధానంగా పత్తి రైతాంగం దివాలా తీసి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడుతుంది దేశంలో 60 లక్షల పత్తి రైతుల ఉసురు పోసుకునే ఈ చర్యలను జీవోను తక్షణ మే ఉపసంహరించుకోవాలి. స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం పత్తికి పదివేల రూపాయల మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. ఆత్మహత్య చేసుకున్న రైతాంగ కుటుంబాలకు 25 లక్షల ఎక్స్గ్రేషియా వారి పిల్లల చదువుకు ఏర్పాటు వారి రుణాలను మాఫీ చేయాలి. కాటన్ కార్పొరేషన్ ను పునః నిర్మించి పత్తి శేఖర్ కేంద్రాలను పెంచాలి పత్తి కొన్న ఎనిమిది గంటల్లోపే డబ్బులు చెల్లించాలి వీటితోపాటు ఇప్పటికే చేసుకున్న శిక్ష వాణిజ్య ఒప్పందాలను రద్దు చేసుకోవాలి. రైతాంగ ప్రయోజనాలను కాపాడాలి. తదితర డిమాండ్లతో ఈ నెల 10న ఖమ్మంలో సంయుక్త కిసాన్ మోర్చా భాగస్వామ్య రైతు సంఘాలతో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యాలయంలో సదస్సును ఏర్పాటు చేస్తున్నాం . సదస్సులో కేంద్ర ,రాష్ట్ర సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు పాల్గొన్నారు. రైతాంగం అధిక సంఖ్యలో పాల్గొనాలి. ఈ కార్యక్రమంలో రైతులు తోటకూరి పుల్లారావు, అంబటి మల్లికార్జున్ ,తాత వెంకటి ,నారపోగు వెంకటేశ్వర్లు, వంకాయలపాటి అప్పా రావు, సుమన్ ,మహిళా రైతులు పాల్గొన్నారు.

## ఫ్యాబ్రికేషన్ కార్మికునికి రావలసిన బకాయి వేతనం ఇప్పించిన

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దూలపల్లి ఇండస్ట్రీ ఏరియాలో "ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్" ఓనర్ రవి దగ్గర సన్నీ అనే కార్మికుడు ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్ లో గత కొన్ని సంవత్సరల నుంచి ఫ్యాబ్రికేషన్ ఓనర్ రవి దగ్గర పని చేసేవారు... కొన్ని అనివార్య కారణాలవల్ల ఫ్యాబ్రికేషన్ వర్క్ మానేయడం జరిగింది.. గత సంవత్సరం ఆగస్టు నెల లో కార్మికుడు సన్నీకి రావాల్సిన వేతనం మొత్తం 27,000/- వేల "ఇరవై ఏడువేల రూపాయలు" ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు ఫ్యాబ్రికేషన్ ఓనర్ రవి నీ ఎంత అడిగినా నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికుడు సన్నీ తమకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తమకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి.. హుటాహుటిన ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్ దగ్గరికి వెళ్లి ఓనర్ రవితో పలుమార్లు చర్చించి కార్మికుడికి రావాల్సిన వేతనం, 27,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది....ఫ్యాబ్రికేషన్ కార్మికుడు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన రవి కి ప్రత్యేక ధన్యవాదాలు, తెలియజేశారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

## చెన్నకేశవ యూత్ కమిటీ లడ్డూ లాటరీ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని




చింతకాని మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి టెంపుల్ రోడ్ నందు 4 వ వార్షికోత్సవం సందర్భంగా చెన్నకేశవ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి వినాయకుని విగ్రహం దగ్గర శుక్రవారం నాడు లడ్డు లాటరీ ని ప్రారంభించిన చింతకాని మండల ప్రెస్ క్లబ్ కార్యదర్శి దిశ రిపోర్టర్ వెన్నబోయిన సురేందర్ ,నది ధాత్రిక పత్రిక రిపోర్టర్ దునుకుల వీరేందర స్వామి వారి లాటరీ లో ప్రథమ,ద్వితీయ,తృతీయ టోకెన్స్ లో మొదటి లాటరీ టోకెన్ లో చింతకాని గ్రామానికి చెందిన ఆముదాల గోవిందరావు కైవసం చేసుకున్నారు.రెండవ లాటరీ టోకెన్ లో చింతకాని గ్రామానికి చెందిన చెరుకుపల్లి అరుణ,మూడవ టోకెన్ ను నరసింహాపురం గ్రామానికి చెందిన ఉప్పెల్లి గోపయ్య లు మహా లడ్డు ప్రసాదం ను సొంతం చేసుకున్నారు కమిటీ సభ్యులు లడ్డు ని ఆముదాల గోవిందరావు కి అందజేశారు.ఈ కార్యక్రమంలో చెన్నకేశవ యూత్ అధ్యక్షుడు ఉప్పెల్లి నాగార్జున,ఉపాధ్యక్షుడు గంధసిరి రాజేష్,కమిటీ సభ్యులు కౌశిక్,చరణ్,చరణ్ వినయ్, గౌతమ్,రామకృష్ణ,శేఖర్ మరియు భక్తులు కామగాణి బ్చయ్య,గంధసిరి శ్రీను,కొంపెల్లి శ్రీను,గడ్డం వెంకటేశ్వర్లు,గంధసిరి వెంకటేశ్వర్లు,కొడవకంటి సైదేశ్వర్రావు,తాళ్లూరి వెంకటేశ్వర్లు, జాజాల రాజు, మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## హిందూ పండుగలపై ఆంక్షలు ఎత్తివేయాలి

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రుద్రూర్ లోని సర్వజనిక్ గణేష్ మండలి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన హెూమం, పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు 75 సంవత్సరాలుగా హిందువుల ఐక్యతకు చిహ్నంగా నిలుస్తున్న రుద్రూర్ సర్వజనిక్ గణేష్ మండలిని వారిని అభినందించారు. కుల, జాతీ వైషమ్యాలు లేకుండా హిందువులు ఏకం అవ్వాలని, ఆశించిన బలగంగాధర్ తిలక్, ఛత్రపతి శివాజీల కల సాకారం చేయాల్సిన బాధ్యత యువతపై ఉందని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హిందువుల పట్ల చిన్నచూపు చూస్తుందని ధ్వజమెత్తారు. హిందూ పండుగలు వస్తే రాష్ట్రంలో ఆంక్షలు పెట్టడం సరైన పద్ధతి కాదని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు ఎత్తివేసి పరిమితికి లోబడిన సౌండ్ సిస్టంకు అనుమతి ఇవ్వాలని, ప్రశాంత వాతావరణంలో జరిగే శోభయాత్రలకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. హిందువుల ఐక్యత ఈ తొమ్మిది రోజులే కాకుండా భవిష్యత్ లో హిందూ సమాజానికి, హిందూ ధర్మానికి ఎటువంటి ఆపద వచ్చిన హిందువులంత ఐక్యతతో జాయించాలి అన్నారు. అనంతరం పలు మండపాలలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆగమయ్య గురుస్వామి, ధన్పాల్ శ్రీనివాస్, పార్షి రాజు, ఎంసాని రవి, చెన్న గంగరత్నం, లభిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జీవిత భీమా ప్రతి ఒక్కరి జీవితాల్లో భాగం కావాలి

**నిజామాబాద్ టౌన్ ఏసీపీ రాజ వెంకటరెడ్డి**

**ముగిసిన ఎల్ఐసి వారోత్సవాలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జీవిత భీమా ప్రతి ఒక్కరి జీవితాల్లో భాగం కావాలని నిజామాబాద్ టౌన్ ఏసీపీ రాజ వెంకటరెడ్డి సూచించారు. భారతీయ జీవిత బీమా సంస్థ నిజామాబాద్ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుంచి నిర్వహించిన ఎల్ఐసి వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. వారోత్సవాల్లో భాగంగా ఎల్ ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ గోపాల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏజెంట్లకు ఉద్యోగులకు పాలసీదారులకు డాక్టర్ జి. సాయి ప్రసాద్ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అలాగే సుమారు 15 మందితో రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సుభాష్ నగర్ లోని బీసీ హాస్టల్ లో ఎల్ఐసి గురించి ఉపన్యాస పోటీలు నిర్వహించారు. గురువారం రాత్రి జరిగిన వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఏసీపీ రాజ వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవిత భీమా ప్రతి ఒక్కరి జీవితాల్లో భాగం కావాలని అన్నారు. ఎల్ ఐసి మేనేజర్ సక్రు, ఏబీఎం కాశీనాథ్, ఇన్చార్జి రమణ, ఎల్ ఐ సి చీఫ్ అడ్వయిజర్ కోటగిరి చంద్రశేఖర్ పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం, 06-09-2025


# తెలంగాణ జల స్ఫూర్తికి కాంగ్రెస్ అపకీర్తి

**కేసీఆర్ పై విచారణ రాష్ట్ర ఆత్మగౌరవానికే తలవంపు**

**కాళేశ్వరం జల సింగారం తెలంగాణ కొంగుబంగారం**

**పచ్చని తెలంగాణను మళ్లీ ఎండబెట్టే కుట్రలు**

**బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి ప్రపంచమే అబ్బురపడేలా లక్షల ఎకరాలను సాగులోకి తెచ్చినతెలంగాణ జల స్ఫూర్తికి కాంగ్రెస్ ప్రభుత్వం అపకీర్తి తెస్తోందని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు. తెలంగాణ సజీవ జల దృశ్యాన్ని అదృశ్యం చేసేలా కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని, లక్షల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని నీలాపనిందలు వేసి కేసీఆర్ పై సీబీఐ విచారణ కోరడం రాష్ట్ర ఆత్మగౌరవానికే తలవంపు అని ఆయన శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. కాళేశ్వరం జల సింగారం తెలంగాణ కొంగుబంగారమని ఆయన అభివర్ణించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ లు సృష్టించిన అపోహలను అనేక వేదికల ద్వారా తొలగించినా అదేపనిగా విషం కక్కుతున్నారని ఆయన మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేదని అర్థమై తాజాగా సీబీఐ విచారణ అంటూ సరికొత్త మోసానికి తెరదీశారని ఆయన ఎద్దేవా చేశారు. ఆది నుంచి తెలంగాణ విలన్ పాత్ర పోషించిన కాంగ్రెస్ నేతలు కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పాలన చూసి కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. తడారి ఎడారిగా మారిన తెలంగాణ భూములు పచ్చ బారెలా చేసిన కాళేశ్వరం జలధారలు చూసి కాంగ్రెస్ నాయకుల కళ్లు ఎర్రబారుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం బాగుపడటం ఓర్వలేని ద్రోహులంతా ఒక్కటై కేసీఆర్‌పై కక్ష గట్టారని జీవన్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం తెచ్చి దశాబ్దాల కల నెరవేర్చడమే కాక అద్భుతమైన పాలనతో అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కక్ష సాధింపులకు పాల్పడటం సిగ్గుచేటని అయన ధ్వజమెత్తారు. పచ్చని తెలంగాణను మళ్లీ ఎండబెట్టే కుట్రలు చేస్తున్నారని, తెలంగాణకు దక్కాల్సిన నీటిని ఆంధ్రప్రదేశ్ కు తరలించే ఎజెండా తో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు. రేవంత్, మోడీ, చంద్రబాబు కుయుక్తులను ఎండగడతం,

## "ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది"

**జేసీఐ అలుమ్ని జోన్ వైస్ చైర్మెన్ విజయానంద్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

సమాజంలోని అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని జేసీఐ అలుమ్ని జోన్ వైస్ చైర్మెన్ జిల్కర్ విజయానంద్ అన్నారు. జేసీఐ అలుమ్ని క్లబ్, విశ్వతేజస్ సంస్థల ఆద్వర్యంలో నిజామాబాదు నగరంలోని వీఎన్నార్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిద పాఠశాలలకు చెందిన 14 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా హాజరైన జేసీఐ అలుమ్ని జోన్ వైస్ చైర్మెన్ విజయానంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వతేజస్ అధ్యక్షుడు తిరునగరి శ్రీహరి, టీచర్స్ డే ప్రాజెక్టు చైర్మెన్ లావణ్య,జేసీఐ జోన్ ఆఫీసర్ జిల్కర్ నయన్, పూర్వధ్యక్షుడు యాదేష్, గంగాదాస్, మహిళా విభాగం పూర్వాధ్యక్షురాలుప్రసన్న, వీణ,జేసీఐసభ్యుడు యశ్వంత్ తదితరులున్నారు.



## ఉపాధ్యాయ దినోత్సవం..

## రక్తదానం చేసిన ఉపాధ్యాయుడు,లెక్చరర్ లింగం

**జిల్లా రక్తదాతల సేవాసమితి నిర్వాహకులు**

**బోనగిరి శివకుమార్,ముదాం శ్రీధర్ పటేల్**

టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్



కామారెడ్డి జిల్లాలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స రక్తలేమితో చికిత్స పొందుతున్న కాచాపూర్ గ్రామానికి చెందిన జయ రాములు అనే పేసెంట్ కు అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవా సమితి నీ సంప్రదించడంతో ఒక్క ఫోన్ చేయగానే కామారెడ్డికీ చెందిన RK డిగ్రీ కాలేజ్ లెక్చరర్ లింగం, సహకారంతో వారికీ కావాల్సిన ఓ పాజిటివ్ రక్తం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం రోజు రక్తం ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయం అని విద్యా నేర్పుతూ విద్యార్థుల జీవితాలు బాగుపరిచే ఉపాధ్యాయులు ఇలా రక్తం ఇస్తూ కూడా పేషెంట్ల కుటుంబాల జీవితాలు బాగుపడేట్టు చేస్తున్నారని తెలుపడం జరిగింది.రక్తదాతకు జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్,ముదాం శ్రీధర్ పటేల్, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ మోహన్ బ్లడ్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వ్యవసాయం మార్కెట్ యార్డ్ కార్మికుల రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

**ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య పిలుపు**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

వ్యవసాయం మార్కెట్ యార్డ్ కార్మికుల రాష్ట్ర రెండవ మహాసభను జయప్రదం చేయాలని ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య పిలుపునిచ్చారు.ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులోని గుమస్తా సంఘం కార్యాలయంలో విలేకరుల నిర్వహించారు. ఈ సందర్భంగా ఓమయ్య మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఉమామహేశ్వర ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర అమాలి, దడువాయి, చాట, గుమస్తా, స్వీపర్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండవ మహాసభలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ శాసనసభాపక్ష నాయకులు కూనంనేని సాంబశివరావు, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు హాజరవుతున్నారని అన్నారు. ఈ మహాసభల్లో తెలంగాణ వ్యాప్తంగా మార్కెట్ యార్డుల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై చర్చించడంతోపాటు మార్కెట్ యార్డుల అభివృద్ధి, మార్కెట్ యార్డుకు తను పండించిన ధాన్యాన్ని తీసుకువచ్చే రైతుల స్థితిగతులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు పై చర్చించడం జరుగుతుందని, సంవత్సరానికి 11 నెలలు పనిచేయాల్సిన మార్కెట్ యార్డులు రెండు నెలలకు మించి పని చేయకపోవడంపై చర్చించడంతోపాటు రాబోయే కాలంలో మార్కెట్ యార్డు పూర్వ వైభవం కోసం నిర్వహించే పోరాట కార్యక్రమాన్ని రూపకల్పన చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలకు రాష్ట్రంలోని మార్కెట్ యార్డులకు సంబంధించిన కార్మికులందరూ పాల్గొంటారని, జిల్లాకు సంబంధించి ప్రతి మార్కెట్ యార్డ్ నుంచి కార్మికులు ఈ మహాసభలో పాల్గొని తమ అమూల్యమైన సలహాలు సూచనలు ఇచ్చే భవిష్యత్తు పోరాటంలో పాల్గొనటానికి ఈ మహాసభకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో హమాలీ యూనియన్ అధ్యక్షుడు పరశురాం, కార్యదర్శి శ్రీహరి, దడువాయి యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి రణం రవీందర్ గౌడ్, గుమస్తా సంఘం అధ్యక్షుడు బాలాంజనేయులు, నాయకులు శివ, చాటా యూనియన్ నాయకులు అనసూయ, నరసయ్య, సుధాకర్ గౌడ్, నరేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## హరికృష్ణకు దళిత రత్న అవార్డు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన జర్నలిస్టు టి. హరికృష్ణ దళిత రత్న అవార్డును అందుకున్నారు. సికింద్రాబాద్‌లో నిర్వహించిన టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశంలో పత్రికారంగంలో నిరంతరం దళిత సమాజం కోసం పోరాడుతున్న కలం వీరుడు టీ. హరికృష్ణను మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు మాదిగ చేతుల మీదుగా దళిత రత్న అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇటుక రాజు మాదిగ మాట్లాడుతూ దళిత సమాజం, ముఖ్యంగా మాల, మాదిగలు ఎదుర్కొంటున్న అన్యాయం, అణచివేతపై హరికృష్ణ గళమెత్తి ఆయుధంగా మార్చుకుని ఎప్పటికప్పుడు సమాజానికి అండగా నిలుస్తున్నారన్నారు. ముఖ్యంగా మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ వారి బాగోగుల కోసం అధికారుల దృష్టిని ఆకర్షించడం, పరిష్కారం సాధించే వరకు పోరాడడం ఆయన ప్రత్యేకత అని ప్రశంసించారు. అలాగే హరికృష్ణ తన జర్నలిజం ద్వారా దళిత సమాజానికి గొంతుకగా నిలిచి వారిలో నమ్మకాన్ని పెంపొందించే కృషి చేస్తున్నారని, ఈ అవార్డు ఆయన నిరంతర సేవలకు గౌరవప్రదమైన గుర్తింపుగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన జిల్లా కమిటీ అధ్యక్షుడు మల్లని శివ మాదిగకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దళిత రత్న అవార్డు హరికృష్ణకు లభించడం ద్వారా సమాజానికి అండగా నిలిచే పత్రికారంగం ప్రాధాన్యత మరింత బలంగా ప్రతిఫలించిందని సమావేశంలో పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా తోటి పెద్దలకు, స్నేహితులకు, శ్రేయోభిలాషులకు మనస్ఫూర్తిగా నమస్కారాలు తెలియజేస్తూ తనకు దళిత రత్న అవార్డు వచ్చిందని దళిత రత్న అవార్డు గ్రహీత హరికృష్ణ అన్నారు.

## ఉన్నత పాఠశాలకు

## కంప్యూటర్లు అందజేసిన మహమ్మద్ రఫీ



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

శ్రీ శ్రీనివాస రైస్ మిల్లు యజమాని మహమ్మద్ రఫీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలమత్కేపల్లి నామవరం కు కంప్యూటర్‌లను అందజేయుటకు, బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ కు 1,00,000/- పంపియున్నారు. ఇంత మొత్తాన్ని విరాళంగా అందజేసినందుకు వారికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మత్కేపల్లి నామవరంప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపినారు.

## టీజీవీబీ ఆధ్వర్యంలో

## సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు




టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్

బిక్కనూరు పట్టణ కేంద్రంలో శుక్రవారం టీజీవీబీ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ 137 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేవుని భరత రాజ్,మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ చేసినటువంటి సేవలను గుర్తు చేసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో విజయ్ నితిన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలంలో

## ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి




మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ముస్లింలు శుక్రవారం మిలాద్–ఉన్–నబీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ వేడుకల్లో భాగంగా మసీదులన్నీ ఆధ్యాత్మిక సందడితో కళకళలాడాయి.వేడుకల సందర్భంగా మత పెద్దలు, బోధకులు ప్రవక్త మహ్మద్ జీవితం, ఆయన చేసిన సేవలు,ఇస్లాం మత స్థాపన గురించి వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఇస్లాం క్యాలెండర్ ప్రకారం మూడో నెల అయిన రబీ–అల్–అవ్వల్‌లో పౌర్ణమికి ముందురోజు ప్రవక్త జన్మించారని తెలిపారు. అలాగే మహ్మద్ ప్రవక్త కేవలం ముస్లింల కోసమే కాదని, విశ్వంలో ఉన్న సమస్త జీవరాశుల కోసం అల్లాహ్ నియమించిన ప్రవక్త అని పేర్కొన్నారు.అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ పవిత్రమైన రోజున పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.జాన్కంపేట్‌లోని మసీదులో ఏకంగా 20మంది యువకులు రక్తదానం చేసి ఈ వేడుకలకు మరింత ప్రాముఖ్యత తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో మత పెద్దలు, యువకులు, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## "హిందూ పండుగలపై ఆంక్షలు ఎత్తివేయాలి"

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



రుద్రూర్ లోని సర్వజనిక్ గణేష్ మండలి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన హోమం, పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు 75 సంవత్సరాలుగా హిందువుల ఐక్యతకు చిహ్నంగా నిలుస్తున్న రుద్రూర్ సర్వజనిక్ గణేష్ మండలిని వారిని అభినందించారు. కుల, జాతీ వైషమ్యాలు లేకుండా హిందువులు ఏకం అవ్వాలని, ఆశించిన బలగంగాధర్ తిలక్, ఛత్రపతి శివాజీల కల సాకారం చేయాల్సిన బాధ్యత యువతపై ఉందని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హిందువుల పట్ల చిన్నచూపు చూస్తుందని ధ్వజమెత్తారు. హిందూ పండుగలు వస్తే రాష్ట్రంలో ఆంక్షలు పెట్టడం సరైన పద్ధతి కాదని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు ఎత్తివేసి పరిమితికి లోబడిన సౌండ్ సిస్టంకు అనుమతి ఇవ్వాలని, ప్రశాంత వాతావరణంలో జరిగే శోభయాత్రలకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. హిందువుల ఐక్యత ఈ తొమ్మిది రోజులే కాకుండా భవిష్యత్ లో హిందూ సమాజానికి, హిందూ ధర్మానికి ఎటువంటి ఆపద వచ్చిన హిందువులంత ఐక్యతతో జాయించాలి అన్నారు. అనంతరం పలు మండపాలలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆగమయ్య గురుస్వామి, ధన్పాల్ శ్రీనివాస్, పార్షి రాజు, ఎంసాని రవి, చెన్న గంగరత్నం, లభిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

సేవా భారతి, మాధవ స్మారక సేవా సమితి ఇందూర్ ఆధ్వర్యంలో నగరంలోని బోర్గం (పీ)లో ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఆర్డీవో వెంకటయ్య సేవా భారతి జిల్లా అధ్యక్షుడు ముఖ్యఅతిథిగా, సేవా భారతి తెలంగాణ ప్రాంత సంయోజకుడు వాసు విశిష్ట అతిథిగా హాజరై మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో మాధవ సేవా సమితి అధ్యక్షుడు మర్రి కృష్ణారెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్ (డైట్ ప్రిన్సిపాల్), వీడిసి చైర్మన్ నర్సారెడ్డి, ఎండల శ్రీనివాస రెడ్డి (డిచ్పల్లి ఎంఈఓ), బలవత్రి గణేష్, గంగ నర్సయ్య, దాసరి గంగాధర్, ప్రజ్ఞాభారతి శ్రీనివాస రెడ్డి, దాసరి శ్రీనివాస్, అర్గుల సత్యం, కళ్ళెద వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. నగరంలోని అనేకమంది విశిష్టులు, పుర ప్రముఖులు, సంఘ కార్యకర్తలు, సేవా భారతి కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్ర ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సేవా భారతి సమాజ ఉన్నతి కోసం చేపడుతున్న అనేక కార్యక్రమాల గురించి ఈ సందర్భంగా వివరించారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో రకరకాల సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఆ దిశగా ఇందూర్ నగరంలోని బోర్గాం లో ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని పంపించారు.

## సేవా గణపతి నిమజ్జన శోభాయాత్ర

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సేవా గణపతి నిమజ్జన శోభాయాత్ర నిర్వహించారు. 9 రోజుల పాటు ఘనంగా భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి నేడు ఆధ్యాత్మిక శోభ సంతరించేలా భక్తులు నడుమ సేవా గణపతి నిమజ్జన శోభాయాత్ర పుర వీధుల్ల గుండా బాసర వరకు శోభాయాత్ర నిర్వహించి అనంతరం బాసర నదిలో శాస్త్రోక్తంగా నిమజ్జనం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, కార్యదర్శి వాలా బాలకిషన్, ఈ.సి మెంబెర్స్ మద్ది గంగాధర్, బోడ హన్మండ్లు, దర్శనం రాజు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**డ్వాక్రా మహిళలు సిండికేట్ అయి వ్యాపారం చేయాలి**

**మహిళలు సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుని విద్యుత్ శక్తి ఉత్పత్తి చేసి ప్రభుత్వానికి అద్దెకు ఇవ్వాలి**

**నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి**

**లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ రూరల్

తెలంగాణ రాష్ట్రంలో 20 వేల కోట్ల రూపాయలు బ్యాంకు రుణాలు తీసుకొని సున్నా వడ్డీ తో లక్షలకోట్లు ఐదు సంవత్సరలల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్షమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళను ఉద్దేశించి మాట్లాడు తూ నియోజకవర్గంలోని వివిధ మండలలకు సంబంధించిన 200 కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని రూరల్ ఎమ్మెల్యే పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మహిళలకు పెద్దపీట వేసిందని అన్నారు. ప్రతి సంక్షేమ పథకాలు మహిళలకే ఇస్తున్నామని, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, ఐకెపి ద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, వంటి సంక్షేమ పథకాలు మహిళకే ఇస్తున్నామని అన్నారు. డ్వాక్రా గ్రూపుల్లో 60 సంవత్సరాలు దాటిన తర్వాత మహిళను తీసేసేవారు. ఇప్పుడు 60 సంవత్సరాలు దాటిన మహిళలకు కూడా రుణాలు ఇస్తున్నామని అన్నారు. కొత్త గ్రూపులో కూడా మహిళలు చేరి రుణాలు తీసుకోవచ్చని అన్నారు. ఇంద్రమ్మ ఇల్లు కట్టుకున్న వారికి డబ్బులు లేకపోతే డ్వాక్రా గ్రూపుల ద్వారా లక్ష రూపాయలు ఇస్తున్నామని, మహిళలు వ్యాపారం చేసుకోవడానికి సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవడానికి డ్వాక్రా గ్రూపులో మహిళలు సిండికేట్ అయి సోలార్ ప్లాట్ ను ఏర్పాటు చేసుకొని విద్యుత్ శక్తిని ఉత్పత్తి చేసి ప్రభుత్వానికి అద్దెకు ఇవ్వాలని అన్నారు. డ్వాక్రా గ్రూపులో మహిళలు సిండికేట్ అయిన తర్వాత బస్సులను కొని, ఆర్టీసీకి అద్దెకు ఇవ్వచ్చని అన్నారు. త్వరలో మహిళా మాటలను ఏర్పాటు చేస్తున్నామని, హైదరాబాదులో హైటెక్ సిటీలో ఉన్న శిల్పారామంలో వద్ద మూడు ఎకరాల భూమిని ఏర్పాటుచేసి తెలంగాణ వంటలను తయారుచేసి అమ్ముకోవచ్చని అన్నారు. నియోజకవర్గంలో ఉన్న గ్రామాల్లోని మహిళలు ముందు ఆలోచించి కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డిచ్పల్లి, ఇందల్వాయి, జక్రాన్ పల్లి, సిరికొండ, మోపాల్, నిజామాబాద్ రూరల్, ధర్పల్లి మండలాల తహసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, ఐసిడిఎంఎస్ చైర్మన్ తార చందు నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్, డిచ్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అమృతపూర్ గంగాధర్, నిజామాబాద్ రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, ఇందల్వాయి మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, మోపాల్ మండల అధ్యక్షుడు సాయ రెడ్డి, జక్రాన్ పల్లి అధ్యక్షుడు చిన్నారెడ్డి, ధర్పల్లి మండల అధ్యక్షుడు బాల్రాజ్, నిజామాబాద్ రూరల్ మండల అధ్యక్షుడు ఎల్లయ్య, ఖానాపూర్ డివిజన్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# "స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం"

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజు సందర్భంగా నిజామాబాద్ నగరంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూర్య సిద్దయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దివ్యాంగులకు విద్యనం దిస్తున్న ఈ ఉపాధ్యాయుల సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా వారిని శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపికలను బహుకరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో స్నేహ సొసైటీ ప్రిన్సిపల్ ఎస్. జ్యోతి, డి. సునీత టీచర్ అంధుల ప్రత్యేక పాఠశాల, పి. రాజేశ్వరి ప్రిన్సిపాల్, ఎన్. విమల టీచర్, సౌందర్య డాన్స్ టీచర్, మానసికంగా వికలాంగుల పాఠశాల నుంచి సన్మానించారు. అదేవిధంగా అంగన్వాడీ టీచర్లుగా పనిచేస్తున్న ఓంకార్ లక్ష్మి, ఏ. స్వాతి, సందీప లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీచర్లుగా పనిచేసిన దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం దివ్యాంగ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి అలరించారు.

# "భారతీయ జనతా పార్టీలో టికెట్లు నిర్ణయించేది కోర్ కమిటీనే"

**అగమ్య గోచరంగా కొన్ని నియోజకవర్గాల నేతల పరిస్థితి**

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గత కొన్నేళ్లుగా నిజామాబాద్ జిల్లాలో భారతీయ జనతా పార్టీ చాలా బలంగా తయారైంది. స్థానిక ఎన్నికలు ఈనెల చివరి నాటికి జరిగే అవకాశం ఉన్నందున దానికి తగ్గట్టే భారతీయ జనతా పార్టీలో టికెట్ల కోసం భారీగా డిమాండ్ ఏర్పడింది. కాగా కొంతమంది జడ్పిటిసి, ఎంపీటీసీ, కౌన్సిలర్లు కార్పొరేటర్లుగా పోటీ చేసేందుకు సిద్ధమైన ఆశావహులు ఎవరికి వారే తమ నియోజకవర్గ నాయకుల దగ్గర టికెట్ ఇప్పించాలని కోరుతున్నారట. దానికి తగ్గట్టే కొంతమంది నాయకులు పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న తమ తమ అనుచరులకు టికెట్లు ఇప్పిస్తామని హామీ ఇస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. తీరా ఈ వ్యవహారం అంతా పార్టీ పెద్దల చెవిలో పడింది. క్రమశిక్షణకు మారుపేరైన భారతీయ జనతా పార్టీలో టికెట్ల ఎంపిక ప్రక్రియ ఏ ఒక్క నాయకుడికీ లేదని వారు స్పష్టంగా చెప్పేశారట. వ్యక్తిగతంగా ఎవరికి కూడా టికెట్లు ఇచ్చే అధికారం భారతీయ జనతా పార్టీలో లేదని, జిల్లా కోర్ కమిటీ ఆశావాహల జాబితా తయారు చేస్తుందని, దానికి అనుగుణంగానే రాష్ట్ర అధ్యక్షుని నిర్ణయం మేరకే టికెట్లు దక్కుతాయని జిల్లాకు చెందిన భాజపా ముఖ్య నేత తెలియజేశారు. దీంతో ఈ టికెట్ నీకే అని అభయమిచ్చిన కొన్ని నియోజకవర్గాల నేతల పరిస్థితి అగమ్యగోచరమైంది.

# అనారోగ్య పరిస్థితిలో ఉన్న బాధిత కుటుంబానికి ఆదె ప్రవీణ్ చేయూత

**రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేత**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ నగరంలోని ముదిరాజ్ వీధిలో జేల్లా భరత్ ఆనారోగ్య పరిస్థితి చూసి చలించి పోయినా నిజామాబాద్, ఇందూర్ సర్వసమాజ్ కమిటీ కో. కన్వీనర్, నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదే ప్రవీణ్ కుమార్ చేయూతను అందించారు. వారికీ రెండు నెలలకూ సరిపడా బియ్యం, పప్పులు, ఇతర నిత్యావసర సరుకులు అందించడంతో పాటు కొంత మొత్తం నగదును అందించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆదే ప్రవీణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రభుత్వ పెద్దలు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మహమ్మద్ షబ్బీర్ అలీ సాబ్.. జేల్లా భరత్ ఆరోగ్య పరిస్థితి కుదుటపడుట కోరకు సహాయం చెయ్యడానికి ముందుకు రావాలని, వారి ఆరోగ్య పరిస్థితి కుదుట పడటం కోసం సరియైన వైద్య సహాయం అందించడానికి సహాయ పడాలని కోరడం జరిగిందన్నారు. అలాగే ఇక్కడి నిజామాబాద్ నగరం ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సైతం వారికీ తోచిన సహాయం వెనువెంటనే అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా ఉద్యమకారులు ఈర్ల శేఖర్, జండా బాలాజీ గుడి డైరెక్టర్ వేముల దేవిదాస్, మాజీ కౌన్సిలర్ కోనేరు సాయి కుమార్, మోస్రా నారాయణ, మహిళలు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపు నిర్ణయం హర్షనీయం

**నిత్యవసర వస్తువులు పేద ప్రజలకు అందుబాటులోకి వస్తాయి**

**జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శిమల్లెపాక సాయిబాబు**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల కేంద్రంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మల్లె పాక సాయిబాబా మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ తీసుకున్నటువంటి జిఎస్టి తగ్గింపు నిర్ణయంతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని నిత్యవసర వస్తువులు ధరలు పేద ప్రజలకు అందుబాటు లో ఉంటాయని ఇది పేదలకు ఎంతో మేలు చేస్తుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు.జీఎస్టీ గురించి తప్పుడు ప్రచారాలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు తగ్గింపుతో రాష్ట్రాల ఆదాయం కోల్పోతుందని విమర్శిస్తున్నారని కానీ పేదవారికి ధరలు అందుబాటులో ఉంటాయని ఆలోచించలేకపోతున్నారన్నారు. జీఎస్టీ తగ్గింపు ద్వారా మోడీ ప్రజలకు దసరా దీపావళి కానుక అందించారన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నారాయణదాసు నాగరాజు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాజుల మహేందర్,బిజెపి సీనియర్ పార్టీ నాయకులు పూసపెల్లి శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులను సన్మానించిన పూర్వ విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఉపాధ్యాయ దీనోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ పద్మ నగర్ లోని వివేకానంద విద్యాలయం పూర్వ విద్యార్థులు (1997-98) తమ గురువుల స్వగృహానికి వెళ్లి వారి ఆశీస్సులు పొంది శాలువాలతో సత్కరించారు. గురువు చింతల శ్రీనివాస గుప్త మాట్లాడుతూ పాతికేళ్లు దాటినా చిన్ననాటి గురువులను గుర్తించుకొని సన్మానించడం ఎంతో ఆనందదాయకమని, గురువులను స్మరించుకునే శిష్యులకు ఎల్లప్పుడూ ఎదుగుదల ఉంటుందని అన్నారు. తాను రాసిన శ్రీ విలాస శతకం, చిగురింతలు, వేసవి సెలవులు పుస్తకాలను వారికి బహుకరించి, విద్యార్థులందరినీ మనస్పూర్తిగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని గురువులను సన్మానించిన పూర్వ విద్యార్థులు టి. శ్రీనివాస్, బి. వినాయక్, జి. సదానంద్, జి. అమర్దీప్, వై. సునీల్, సిహెచ్ శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# విజయ్ హైస్కూల్లో ఉపాధ్యాయులకు సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముబారక్ నగర్ లోని విజయ్ హై స్కూల్లో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గత దశాబ్దానికి పైగా పాఠశాలలో విశిష్ట సేవలు అందించిన సీనియర్ మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సన్మానం అందుకున్న వారిలో సీనియర్ మహిళా ఉపాధ్యాయులు పద్మజ, సుమలత, గంగ లక్ష్మి, రూప ఉన్నారు. విజయ్ హై స్కూల్ కార్యదర్శి డాక్టర్ అమృతలత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో వారిని ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పాఠశాల స్థాపించి 45 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా పాఠశాల చరిత్రను బుర్రకత రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వి. ప్రభాదేవి, అకాడమిక్ డైరెక్టర్ టి. వసంత, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ పి. సుజాత, ప్రిన్సిపల్ పి. విజేత ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్య నేర్పిన గురువుకి ఘనంగా సన్మానం..

**ఎమ్మెల్యే మందుల సామేల్**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)





జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ మాట్లాడుతూ..మనకు చదువుతో పాటు మంచి క్రమశిక్షణ,నైతికవిలువలతో మన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతూ,మన ఎదుగుదలలో ప్రతిక్షణం అండగా నిలపడుతూ,ఎటువంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా మన ఉన్నతిని చూసి మురిసిపోయే మహోన్నతమైన వ్యక్తి గురువు అని అన్నారు. గురువులందరికీ..., ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు తన గురువుని కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ బాల్యం అనుభూతిని నెమరు వేసుకుంటూ.... వారికి జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వారికి చిరుసన్మానం చేయటం జరిగింది.

# చికిత్స పొందుతూ మహిళ మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

చికిత్స పొందు మహిళా మృతి చెందిన సంఘటన వెలుగు చూసింది. మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధి డికంపల్లి గ్రామానికి చెందిన జిలకర ముత్తెమ్మ, శుక్రవారం నిజామాబాద్ జనరల్ దవాఖానాలో చికిత్స పొందుతూ 10 గం :20 నిమిషాలకు మృతి చెందింది. మృతురాలు కొన్ని రోజులుగా అరోగ్యం బాగోలేక గురువారం రాత్రి గడ్డి మందు సేవించి ఆత్మహత్యప్రయత్నం చేసింది. దీనిని కుటుంబ సభ్యులు గమణించి నిజామబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మరణించింది. కుమారుడు జిలకర పోశెట్టి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ తెలిపారు

# రెండో విడత దళిత బంధు నిధులను విడుదల చేయాలని అర్ధనగ్న ప్రదర్శన

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి నియోజకవర్గం అడ్డగూడూర్ మరియు మోత్కూరు మండలాల రెండో విడత దళిత బంధు లబ్ధిదారులు అందరు కలిసి నేడు స్థానిక అడ్డగూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద రెండో విడత దళిత బంధు నిధుల విడుదలలో భాగంగా ఎకౌంట్లో జమ చేసిన 3 లక్షల రూపాయలతో పాటు ఏడు లక్షల రూపాయలను నిధులు జమ చేసి గ్రౌండింగ్ పూర్తి చేసి ప్రొసీడింగ్ పత్రాలు ఇవ్వాలని వెంటనే దళిత బంధు నిధులను విడుదల చేయాలని అర్ధ నగ్న ప్రదర్శనలతో పాటు ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా దళిత బంధు లబ్ధిదారులు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏదైతే దళితుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిందో దళిత బంధు పథకాన్ని అమలు చేయడమే కాకుండా రెండో విడతలో భాగంగా రెండు మండలాలు అడ్డ గూడూర్ మరి మోత్కూర్ లబ్ధిదారులకు నిధులు గత ప్రభుత్వం జమ చేసింది ఎన్నికల దృష్ట్యా ప్రభుత్వాలు మారి అకౌంట్ ఫ్రీజింగ్ లో ఉన్నది తద్వారా ఈ అకౌంట్ ని ఫ్రీజింగ్ నుంచి తొలగించాలని పలుమార్లు కలెక్టర్లను, ఈడి ఎన్నో సార్లు అధికారులను కలిసిన పలితం శూన్యంగా మారింది.. మరియు గత గత నెలలో గారిని కలిసి నిధులను విడుదల చేయాలని విన్నవించుకోవడం జరిగింది. తద్వారా అధికారులు గారు సానుకూలంగా స్పందించిన ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకుండా నిధుల విడుదలలో జాప్యం జరుగుతా ఉన్నది కాబట్టి మా ఆవేదన మా బాధ తెలియజేయడానికి ఈరోజు అడ్డగూడూరు మండలం కేంద్రంలో ధర్నా చేయడం జరిగింది.అధికారులారా నిధులు విడుదల చేయాలని మేము వేడు కుంటున్నామన్నారు.ఒక విన్నపం చేస్తూ మాయందు అధికారులు దయ తలిచి నిధులు విడుదల చేయాలని మీ సహాయ సహకారాలు అందించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాము



అని అన్నారు .ఈ కార్యక్రమంలో దళిత బంధు లబ్ధిదారులు బాలెంల నరేందర్ ,జిల్లా శివాజీ, ఈటికాల ఆంజనేయులు, కడియం నాగన్న, ఈదుల శ్రీనివాస్,బోనాల మహేందర్,జక్కుల గిరి, ఇరుగు లక్ష్మణ్,పనుమటి ప్రభు, కూరేళ్ల రమేష్,శ్రీరాముల నర్సింహ,ఈమ్యానియెల్,తల్లపెల్లి కృష్ణ, గుగ్గిల భరత్, సురారం రాజు,బండి వెంకటేష్, మందుల విజయ్, తలపాక మహేష్,దర్శనాల మహేందర్, గూడెపు పరమేష్, గూడెపు సుభద్ర, బాలెంల మధు, చిప్పలపెల్లి నరేందర్, సైదులు, సోమన్న,తదితరులు లబ్ధిదారుల అందరూ పాల్గొన్నారు..

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
06-09-2025


# ఘనంగా గణనాథుని శోభయాత్ర, నిమజ్జనం వేడుకలు






**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి/మందమర్రి రూరల్:-**
గణపతి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని గత తొమ్మిది రోజులుగా పూజలు అందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి అంగరంగ వైభవంగా బయలుదేరి వెళ్లారు. పట్టణంలో, మండలంలో ప్రతిష్టించిన సుమారు 250 పైగా గణనాథులను అత్యంత వైభవంగా శుభ రాత్రి నిర్వహించి అనంతరం గణేశుని సమీప గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. వినాయక మండలిల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథులను బాజభజంత్రీలు, కోలాటాలతో నృత్యాలు చేస్తూ, శోభాయ మానంగా శోభయాత్ర నిర్వహించి, నిమజ్జ నానికి తరలించారు. అంతకుముందు తొమ్మిది రోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న గణనాథునికి ఆయా ఆయా గణేష్ మండలిల ఆధ్వర్యంలో నిమజ్జనాన్ని పురస్కరిఒచు కొని ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మండప కమిటీల ఆధ్వర్యంలో మండపాల వద్ద నవరాత్రులు పూజలందుకున్న గణనాథుని చేతిలోని లడ్డు, కలశం, వివిధ రకాల పూజా వస్తువులు వేలంపాట నిర్వహించగా, వాటిని సొంతం చేసు కునేందుకు భక్తులు తీవ్రంగా పోటీపడ్డారు. ఆయా మండపాల ఆవరణలో పోటా పోటీ వేలం పాటలతో నవరాత్రులు పూజలు అం దుకున్న లడ్డు ప్రసాదాలను భక్తులు దక్కించుకున్నారు. అనంతరం ఆయా మండపాలలో ప్రతిష్టించిన గణనాథులను ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలతో నిమజ్జనానికి ఏర్పా ట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయా కాలనీలలో గణనాథుల ను ఊరేగింపు నిర్వహించగా, మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ, కోలాటాలతో సంప్రదాయ బద్దంగా నిమజ్జనానికి తరలించారు. గణనాథుని ఊరేగింపుల సం దర్భంగా చిన్నారులు, యువకులు, మహిళలు ఆనందంగా నృత్యాలు చేస్తూ, రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా నిమజ్జన వేడుకల్లో పాల్గొన్నారు. చిన్నారుల, యువకుల, మహిళల నృత్యాలు, కోలాటాలతో పట్టణం, మండలంలోని గ్రామాలు సందడిగా మారాయి. పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రి పూజలు అందుకొని నిమజ్జనానికి బయలుదేరిన గణనాథుల కు ఘన స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించిన, అనంతరం నిమజ్జనానికి తరలించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.





# గణేష్ నిమజ్జనోత్సవ ప్రాంతాలను సందర్శించిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

## బాసర, ఉమ్మెడ బ్రిడ్జి, బోధన్, బోర్గాం తదితర ప్రదేశాల పర్యవేక్షణ



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్**
గణేష్ నిమజ్జనం నిర్వహిస్తున్న బాసర, ఉమ్మెడ బ్రిడ్జి, బోధన్, బోర్గాం తదితర ప్రదేశాలను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆ ప్రాంతాలను సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వినాయక చవితి ఉత్సవాలు శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో జరిగేందుకు పోలీస్ శాఖ విస్తృతమైన బందోబస్తు ఏర్పాట్లు చేసిందన్నారు. గణేష్ విగ్రహాల నిమజ్జనానికి సంబంధించి ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా పరంగా అన్ని అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని పౌరులందరినీ వినమ్రంగా కోరుతున్నామన్నారు. ప్రజలందరూ పోలీసులకు సహకారాన్ని అందించాలని, ఏవైనా అత్యవసర పరిస్థితుల్లో 100 డయల్ నంబర్‌కు కాల్ చేయాలని, లేదా సమీప పోలీసులను సంప్రదించాలన్నారు. ఈ పవిత్ర వేడుకను సురక్షితంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు, సిఐలు, ఎస్సైలు, బందోబస్తు సిబ్బంది ఉన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి**



తుంగతుర్తి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకొని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ ఎర్ర హరికృష్ణ, రిటైర్డ్ ఉద్యోగులు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, కాస మల్లయ్య, తాళ్లపల్లి యాదగిరి , గుజ్జ రామచంద్రయ్య ,బండారు రామచంద్రయ్య, అబ్బయ్య, మిట్ట గడుపుల పురుషోత్తం, మహిళా ఉ పాధ్యాయురాలు ఎల్లబోయిన కృష్ణవేణి, తాళ్ల పెల్లి. విజయలక్ష్మి, లను లైన్స్ క్లబ్ తుంగతుర్తి మండల కేంద్రంలోని పెన్షనర్స్ భవనంలో శుక్రవారం సాలువాలతో ఘనసన్మానం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులుగా లైన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు తల్లాడ కేదారి మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేని వర్ణించారు. విద్యార్థులు విద్యలో రాణించాలన్న ఉన్నతమైన ఉద్యోగాలు పొందాలన్నా సత్మార్గంలో పయనించాలన్న ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, వారికి సన్మానం చేసుకోవడం మనందరి అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి లైన్స్ క్లబ్ కోశాధికారి గుండ గాని రాము,లైన్స్ క్లబ్ సభ్యులు ఓరుగంటి సుభాష్ ,పులుసు వెంకటనారాయణ , గిరి టైలర్స్, వీరబోయిన రాముల యాదవ్, ఎనగందుల శ్రీను, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఈగ నాగన్న, జిల్లా ఉపాధ్యక్షులు బండారు దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లాలి

## డిసిపి ఏ భాస్కర్

## కన్నుల పండుగగా అంజనీ పుత్ర గణ నాథుని నవరాత్రుల వేడుకలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి :-**
జిల్లాలో వినాయక చవితి వేడుకల సందర్భంగా జిల్లా ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతూ, శాంతియుతంగా నిమజ్జన వేడుకలు నిర్వహించుకోవాలని డిసిపి ఏ భాస్కర్ తెలిపారు. వినాయక నవరాత్రి మహెూత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం జిల్లా కేంద్రంలోని వంద ఫీట్ల రోడ్డు వద్ద అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయం సమీపంలో అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని ఆయన సందర్శించి, మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా డిసిపి భాస్కర్ ను అంజనీ పుత్ర ఎస్టేట్స్ చైర్మెన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి లు ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ, జిల్లా ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లి శాంతి, ఐక్యతతో పండుగలు నిర్వహించుకోవాలన్నారు. తెలంగాణ పండుగలు మన సంస్కృతికి అద్దం పడతాయని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వంగా ప్రతి పండుగను వేడుకగా నిర్వహించుకుని, మధుర జ్ఞాపకాలుగా మార్చుకోవాలని సూచించారు. అనంతరం అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి లు మాట్లాడుతూ, వంద ఫీట్ల రోడ్డు వద్ద అంజనీపుత్ర కార్యాలయం సమీపంలో వినాయకుని ఏర్పాటు చేసిన నాటి నుంచి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని, వారి సహకారం, ఆశీర్వాద బలంతో సేవాకార్యక్రమాల్లో అంజనీపుత్ర సంస్థ చురుకైన పాత్ర పోషిస్తు, వినూత్న కార్యక్రమాలు చేపడుతూ, విజయవంతంగా దూసుకు వెళ్తున్నామన్నారు. అనంతరం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులను శాలువాతో సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం, డైరెక్టర్ లు సిబ్బంది పాల్గొన్నారు.



# సెక్యూరిటీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-.**



సింగరేణి సెక్యూరిటీ విభాగంలో పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజు గోపాల్, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు కోరారు. యూనియన్ ఆర్గనైజర్ బాసబోయిన కుమారస్వామి ఆధ్వర్యంలో సెక్యూరిటీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి కోరుతూ శుక్రవారం ఏరియా ఎస్ అండ్ పిసి సీనియర్ ఇన్స్పెక్టర్ కు యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ముందుగా సెక్యూరిటీ సిబ్బందిని పరేడ్ అనంతరం కలుసుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజు గోపాల్, ఏరియా కార్యదర్శి రాజేందర్ లు మాట్లాడుతూ, సెప్టెంబర్ 11,12 న జరగనున్న సొంతింటి ఇల్లు కావాలా, క్వాటర్ కావాలా, అని యూనియన్ ఆధ్వర్యంలో జరగనున్న పోలింగ్ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయడం వల్ల సంస్థకు తగ్గనున్న భారం గురించి, కార్మికులకు సొంత ఇంటి కల కొరకు సిఐటియు ఎందుకు పోరాటం చేస్తుందో వారికి సవివరంగా వివరించారు. సెక్యూరిటీ సిబ్బందికి సమయం దాటిన ఇప్పటివరకు యూనిఫామ్ క్లాత్, బూట్లు ఇవ్వలేదని తెలిపారు. సెక్యూరిటీ సిబ్బంది గనులపై గస్తి నిర్వహిస్తున్న సమయంలో చెట్ల పొదల వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని, వాటిని తొలగించాలని సూచించారు. రాత్రి షిఫ్టు విధులు నిర్వహించే గార్డులకు టార్చ్ లైట్ ఇవ్వాలని, పోస్టులలో కొత్త ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని, బెల్లంపల్లి, రామకృష్ణాపూర్ వారికి గతంలో మాదిరి పరేడ్ అక్కడే ఏర్పాటు చేయాలని, పోస్టులన్నింటిలో వర్షానికి ఇబ్బంది లేకుండా మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందికి పరేడ్ అలవెన్స్ లేనందున వారి పర్చేస్ ఆర్డర్లలో పరేడ్ అలవెన్స్ ఇచ్చేలా మార్పులు చేయాలని కోరారు. సెక్యూరిటీ సిబ్బంది యూనిఫామ్ వేసుకోకపోతే ఇబ్బంది పెట్టే యాజమాన్యం సమయానికి ఇవ్వాల్సిన యూనిఫామ్, బూట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం సరైనది కాదని తెలిపారు. సెక్యూరిటీ సిబ్బంది తగ్గుతున్నందున కొత్తగా వస్తున్న యువతి యువకులతో రిక్రూట్మెంట్ చేసి, సంస్థ ఆస్తులను కాపాడాలన్నారు. క్యాడర్ స్కీమును కోలిండియాలో మాదిరి మార్చాలని, రిటైర్మెంట్ సమయంలో వస్తున్న జమేదార్, ఇన్స్పెక్టర్ పదోన్నతుల వలన వేరే ఏరియాకు వెళ్లడం ఇబ్బంది కలుగుతున్నందున ఎక్కడి వారికి అక్కడే పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీ గత సంవత్సరం సంస్థకు వచ్చిన లాభాలను ఆలస్యం కావడం వల్ల కార్మికుల్లో పూర్తిస్థాయిలో బద్నాం అయిందని, ఈసారి అలా కాకముందే యాజమాన్యంపై గతంలో మాదిరి పోరాటాలు చేసి, లాభాలు ప్రకటింపచేసి, యాజమాన్యం చేత 35 శాతం లాభాల వాటా చెల్లించేలా ఒత్తిడి చేసేలా, అన్ని సంఘాలను కలుపుకొని పోరాటం చేయాలని సూచించారు.

# ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-.**
జిఎస్టి పై సంస్కరణలు తీసుకువచ్చిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్ మాట్లాడుతూ, పేద, మధ్య తరగతి కుటుంబాలకు అనుగుణంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ సంస్కరణలు తీసుకొచ్చారని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రభుత్వమని, వారి సంక్షేమం కోసం అనుక్షణం పాటుపడుతున్నారన్నారు. ఇలాంటి ప్రధాని దేశానికి ఉండడం చాలా గర్వకారణం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు డివి దీక్షితులు, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి రంగు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శనిగరపు శ్రీనివాస్, కార్యదర్శి దుర్గం సత్యం బాబు, నాయకులు శ్రీనివాస్, కొంతం రాజు, గాదే రాములు, దాసరి నర్సింగ్, జక్కుల మహేష్, కళ్యాణం శ్రీనివాస్, అయిందల రవీందర్, రమేష్, భాస్కర్, మురళి, వేణు, శ్రీరామ్ లు పాల్గొన్నారు.

# నియామక ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి తరలిన గ్రామ పాలన అధికారులు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
ప్రభుత్వం చేపట్టిన గ్రామ పాలనాధికారులకు నియామక ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి గ్రామ పాలన అధికారులు తరలి వెళ్లారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శు క్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం నుండి 3 బస్సులను జిల్లా ఆదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాల తహసిల్దారులు దిలీప్ కుమార్, శ్రీనివాసరావు దేశ్ పాండే లతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో జరగనున్న కార్యక్ర మంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా గ్రామ పాలనా అధికారులకు నియామక ఉ త్తర్వులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పాలనాధికారుల పోస్టింగ్ ప్రక్రి య పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, నిబంధనలకు లోబడి నిర్వహించడం జరుగు తుందన్నారు. జిల్లా నుండి 124 మంది గ్రామ పాలనాధికారులు ఉత్తర్వుల పంపిణీ కార ్యక్రమానికి హాజరయ్యేందుకు 3 బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి బస్సులో ఒక ఉపతహశీల్దార్, ఒక పోలీస్ కానిస్టేబుల్ ఉంటారని, గ్రామ పాలన అధికారులకు భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉన్నతికి ఉపాధ్యాయులే కారణం

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పరిష్కరిం చుకుని శుక్రవారం జిల్లాలోని రామకృ ష్ణాపూర్ పట్టణంలో న్యూ యూత్ గణేష్ మండలి వద్ద ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ మహంకాళి శ్రీనివాస్ హాజర య్యారు. ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణంలోని జ్యోతి నగర్ కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కారుకూరి రజితను శాలువాతో ఘనంగా సన్మానించి, సరస్వతి దేవి జ్ఞాపికను అందజేశారు. అనంతరం మహంకాళి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థుల ఉన్నతికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధ్యాయులే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ యూత్ గణేష్ మండలి సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
06-09-2025



# కొమురయ్య కృషితోనే సింగరేణి కార్మికులకు పెన్షన్

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా కొమురయ్య వర్ధంతి



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

గతంలో సింగరేణి కార్మికులు పదవి విరమణ పొందిన అనంతరం లభించిన డబ్బులు అయిపోయి, అత్యంత దీనావస్థలో కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న కార్మికులను చూసి, చలించిన మనుబోతుల కొమురయ్య సింగరేణి కార్మికులకు పెన్షన్ ఉండాలని, అధ్యయనం చేసి, పెన్షన్ కోసం పోరాడటం జరిగిందని, ఆయన కృషితోనే నేడు సింగరేణి కార్మికులకు పెన్షన్ అమలవుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమానాథుని సుదర్శన్, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్ లు తెలిపారు. ఏరియాలోని అన్ని గనులు, విభాగాలలో శుక్రవారం యూనియన్ ఆధ్వర్యంలో కొమురయ్య 29వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఏఐటీయూసీ నేతలు కొమురయ్య చిత్రపటానికి పూలమాలు వేసి,నివాళులర్పించారు. ఏరియాలోని అన్ని గనులు, విభాగాలలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించి, ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమానాథుని సుదర్శన్, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్ ల హాజరై, కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సింగరేణి రిటైర్డ్ కార్మికులు నేడు భరోసాగా జీవిస్తున్నారంటే కొమురయ్య ప్రవేశపెట్టిన పెన్షన్ విధానమే కారణమని, సింగరేణి కార్మికులకు కొమురయ్య చేసిన సేవలను కొనియాడారు.సింగరేణి కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడి,యూనియన్ ప్రధాన కార్యదర్శిగా 25 సంవత్సరాలు పాటు కొనసాగి,వేజ్ బోర్డ్ సభ్యుడిగా వేతన ఒప్పందాలలో ప్రధాన భూమిక పోషించి,కార్మికుల జీతభత్యాలు పెంచడంలో కొమురయ్య గణనీయమైన పాత్ర పోషించారని తెలిపారు.తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని,భూస్వాముల,రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన కరుడుగట్టిన కమ్యూనిస్టు యోధుడని, పెన్షన్ కోసం పోరాడుతున్న సమయంలో కొన్ని క్రాఫ్ట్ సంఘాలు పెన్షన్ వద్దని నిలువరించిన వాటిని వ్యతిరేకించి,పెన్షన్ సాధించిన మహానుభావుడు కొమరయ్య అని కొనియాడారు.శేషగిరి వారసత్వానికి పునికి పుచ్చుకొని, తాను చనిపోయేంతవరకు కార్మికుల కొరకు ఉద్యమాలు చేసి, ప్రాణ త్యాగం చేసిన త్యాగశీలి కొమురయ్య ఆశయాలను, సాధించిన హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. కార్మిక హక్కుల సాధన, హక్కుల పరిరక్షణ కోసం యూనియన్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, అవసరమైతే పోరాటాలు సైతం ఏఐటియుసి సిద్ధమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సోమిశెట్టి రాజేశం, పెద్దపల్లి బానయ్య, ఈ రాజేశ్వరరావు, ముల్కలపల్లి వెంకటేశ్వర్లు, గోపతి సత్యనారాయణ, సివి రమణ, సాధనవేణి ప్రభాకర్, మర్రి కుమారస్వామి, ప్రేమ్ లాల్, పారిపల్లి రాజేశం, కలువల శ్రీనివాస్, కే ఓదేలు, గొల్ల శ్రీనివాస్, కన్నం వేణు, రాజేష్ కుమార్ యాదవ్, ఎస్ కొండయ్య, కాసం సమ్మయ్య, పొన్నం శ్రీనివాస్, రాజేందర్, సదానందం, ఎస్ లక్ష్మణ్, విక్రమ్ సింగ్, హేమాచందు, కోటయ్య, కార్మికులు, మహిళా కార్మికులు, యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఐటియు తరపున ఏరియా ఆసుపత్రి నూతన డిప్యూటీ సీఎంఓ కు శుభాకాంక్షలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

సింగరేణి ఏరియాలోని రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి డిప్యూటీ చీఫ్ మెడికల్ అధికారిగా బాధ్యతులు స్వీకరించిన డివైసిఎంఓ మధుకుమార్ కు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) తరపున శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు యూనియన్ ఏరియా అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్, ఏరియా ఆసుపత్రి యూనియన్ పిట్ కార్యదర్శి శ్రీకాంత్ లు తెలిపారు. రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి డిప్యూటీ చీఫ్ మెడికల్ అధికారిగా కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా కృషి చేయాలని కోరారు.



# వైభవంగా టీఎన్జీవోస్ పర్యావరణ హిత వినాయక శోభాయాత్ర

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**





టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ సిద్ధి వినాయక మండపంలో నవరాత్రులను పురస్కరించుకొని పర్యావరణ హిత గణపతికి టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి, వినాయక ఉత్సవాల కార్యనిర్వాహక అధ్యక్షులు గుండేటి యోగేశ్వర్, కమిటీ సభ్యులు పూజలు నిర్వహించి, శుక్రవారం మహిళలు మంగళ హారతులతో భాజ భజంత్రీలతో టీఎన్జీవో కాలనీలో మహిళలు చిన్నారులు కేరింతలు చేస్తూ, గణపతి బప్పా మోరియా నృత్యాలతో ఘనంగా నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించి, ఇందారం గోదావరి వంతెన వద్ద నవ రాత్రులు పూజలు అందుకున్న గణపతిని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అశోక్, హనుమంతరావు, పొన్న మల్లయ్య, సైదం మొండయ్య, హబీబ్ హుస్సేన్, శ్రీపతి బాబు రావు, నాగేశ్వర్, రామ్మోహన్, మహిళలు అరుణ,సప్న, స్వప్న, స్వర్ణ, భక్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# జిఎస్టి శ్లాబుల తగ్గింపు హర్షనీయం

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-.**



కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం జిఎస్టి శ్లాబ్లు తగ్గింపు తీసుకువచ్చిన సంస్కరణలు హర్షనీయమని బిజెపి జిల్లా అధ్యక్షుడు నగనూరి వెంకటేశ్వర్ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లి లు తెలిపారు. బిజెపి ఆధ్వర్యంలో గురువారం జిల్లా కార్యాలయంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి కుటుంబాలకు మేలు చేకూర్చే విధంగా జిఎస్టి శ్లాబ్లు తగ్గిస్తూ ప్రధాని మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయమని తెలిపారు. పేద ప్రజల సంక్షేమం కోసం మోడీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిలాద్ ఉన్ నబి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణా రావు..



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అల్లాపూర్ డివిజన్లోని మిలాద్ ఉన్ నబి వేడుకల్లో పాల్గొన్నారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జన్మదినము పురస్కరించుకుని ఆయన బోధనలు అనుసరిస్తూ ముస్లిం సోదర సోదరీమణులు సుఖసంతోషాలతో జీవించాలని ఆయురారోగ్యాలతో ఉండాలని అల్లాను ప్రార్థిస్తున్నానని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్.. డివిజన్ అధ్యక్షులు ఐలయ్య ముస్లిం సోదరులు పాల్గొన్నారు..

# ముంబైకి హై అలర్ట్

అంగరంగ వైభవంగా గణేశ్ నిమజ్జన ఉత్సవంకోసం ముంబై మహానగరం సన్నద్ధమవుతున్న వేళ.. డజన్ల కొద్దీ బాంబు పేలుళ్లు జరుగుతాయని బెదిరింపు సందేశం రావడంతో నగరం ఉలిక్కిపడింది. పోలీసులు, రాష్ట్రప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. 34 కార్లలో మానవబాంబులను విధ్వంసం సృష్టించేందుకు సిద్ధం చేశామని, అది మొత్తం నగరాన్ని అల్లకల్లోలం చేస్తుందని ఆ బెదిరింపు సందేశంలో పేర్కొన్నారు. ముంబై ట్రాఫిక్ పోలీసు కంట్రోల్ రూమ్ లోని వాట్సాప్ హెల్ప్ లైన్ కు బెదిరింపు మెస్సేజ్ వచ్చింది. శనివారం నాడు అనంత చతుర్దశి. వినాయక చవితి నాటి నుంచి పూజలందుకున్న గణేశ్ ప్రతిమల నిమజ్జన కార్యక్రమం కోసం పోలీసు యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేస్తున్న వేళ ఈ సందేశంతో కలకలం చెలరేగింది. లష్కర్ -ఏ- జిహాదీ గా పరిచయం చేసుకున్న వ్యక్తి ఈ సందేశంలో 14 మంది పాకిస్తానీ టెర్రరిస్ట్ లు భారతదేశంలో ప్రవేశించారని, 400 కిలోల ఆర్డీఎక్స్ ను వినియోగించి మహా నగరంలో పేలుళ్లు జరుపుతామని, అది కోటి మందిని చంపగలదని ఆ బెదిరింపు లేఖలో పేర్కొన్నారు.బెదిరింపు లేఖలో అలర్ట్ అయిన ముంబై పోలీసులు, భద్రతా బలగాలను మోహరించడంతో పాటు, అడుగడుగునా తనిఖీలు చేస్తున్నారు

# చిన్నగూడూరులో గణేశ్ నిమజ్జనోత్సవం ప్రారంభం

## సీనియర్ నేత రావుల రాంరెడ్డి చేతులమీదుగా తొలి కొబ్బరికాయ

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త**



చిన్న గూడూరు మండల కేంద్రంలో గణేశ్ నిమజ్జనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం నిమజ్జన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరై, ఉట్లు కొట్టి మొదటి కొబ్బరికాయ కొట్టి నిమజ్జనోత్సవానికి శుభారంభం చేశారు. నగరంలో వివిధ వీధుల నుండి బజార్లలోంచి భక్తుల ఊరేగింపుగా గణపయ్య విగ్రహాలు నిమజ్జనం కోసం బయలుదేరాయి. డప్పులు, బ్యాండ్లు, భజనలు, నృత్యాలతో వాతావరణం ఉత్సాహంగా మారింది. పిల్లలు, యువత, మహిళలు విపరీతంగా పాల్గొని పండుగ వాతావరణం నెలకొల్పారు. ఈ సందర్భంగా మాట్లాడిన రావుల రాంరెడ్డి గణపయ్య ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖశాంతులు, సంపదలు అలముకోవాలని ఆకాంక్షించారు. ప్రజల ఏకతా, సామరస్యం ప్రతిబింబించే పండుగలలో గణేశ్ నవరాత్రి ప్రత్యేకమైనదని పేర్కొన్నారు. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా పోలీసులు, ట్రాఫిక్ సిబ్బంది విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసి శాంతి భద్రతలు కాపాడారు. గణనీయ సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో చిన్న గూడూరు రంగుల హరివిలాసంగా మారింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రావుల ప్రమోద్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు బోయిని పెద్ద యాకయ్య, మంచాల గోరిష, కొమ్ము మల్ల, బొల్లం రాము, బోయిన వెంకట రాములు, పేర్ల రాంబాబు, బోయిన యాకన్న, షేక్ రహీం పాషా, యాకుబ్ పాషా, మదర్, మొగలగాని యాదగిరి, ఉదయ్, దుర్గ, వివేక్, మాచర్ల దేవేందర్, వెంకన్న, బిక్షం, యాకుబ్, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రవక్త బోధనలు మానవాళికి మార్గదర్శకాలు

## మీలాద్ ఉన్ నభిసందర్భంగా పేదలకు బ్రెడ్,అరటి పండ్లు, ఖీర్ పంపిణీ

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త**



మహబూబాబాద్ జిల్లా న్యూస్: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ సమీపంలో ఉన్న మస్జిద్ - ఏ- మెహబూబియా లో మీలాద్ ఉన్ నభి ముహమ్మద్ ప్రవక్త జననం సందర్భంగా శుక్రవారం జూమా నమాజ్ అనంతరం పేదలకు జిల్లా మైనారిటీ నాయకులు ముహమ్మద్ వాహెద్, వక్ఫ్ బోర్డు మాజీ మెంబర్ షకీల్ ఆధ్వర్యంలో పేదలకు బ్రెడ్, అరటి పండ్లు, ఖీర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవులంతా సమానులేనని ప్రపంచానికి చాటి చెప్పి, మూఢ నమ్మకాలను, దురాచారాలను రూపుమాపి నూతన సభ్య సమాజం కోసం పరితపించిన మహోన్నతుడు మహమ్మద్ ప్రవక్త అని అన్నారు.వారు జన్మించి నేటికీ 1500 సంవత్సరాలు పూర్తయినవని అన్నారు. ఆయన చూపిన ఆచరణీయమైన సన్మార్గం వైపు మనమంతా పయనించవలసిన అవసరం ఉందని అన్నారు. లోక కళ్యాణం కోసం వారు అనేక పోరాటాలు చేశారని ఈ సందర్భంగా గుర్తుకు తెచ్చారు. ఈ కార్యక్రమంలో సాధిక్, అహ్మద్ ఫజల్, ఆసిఫ్, అజహర్,షంషోద్దిన్, ఖాజా,రఫీ హుస్సేన్,ఇంతీయాజ్,ఆయాజ్ , ఖాజా పాషా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# నరేంద్ర మోడీ కి పాలాభిషేకం

**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**



బిక్కనూరు మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోకు పాలాభిషేకం చేశారు. ఎల్లప్పుడు పేద మధ్య తరగతి ప్రజలకు అండగా ఉండే బీజేపీ ప్రభుత్వం భారతదేశ చరిత్రలో మొట్టమొదటిసారి భారీగా 400 రకాల నిత్యవసర సరుకులపై GST ని తగ్గించడం జరిగింది. ఈ నిర్ణయంతో నిరుపేదలకు చాలావరకు మేలు కలుగనుందని బిజెపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు సింగిరెడ్డి ,విలాస్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి గారి రమేష్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా కోశాధికారి సందుగారి సుధాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నాగర్తి నరేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పొన్నాల రంజిత్ కుమార్, మండల కార్యదర్శి బల్ల బాలింగం, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు సందుగారి జైపాల్ రెడ్డి, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కూడిక్యాల ఏకనాథ్, సీనియర్ నాయకులు నాగర్తి రాజిరెడ్డి ఆలకొండ రవీందర్ రెడ్డి, పనాస నర్సింలు, తక్కల రాజేందర్ రెడ్డి,నల్ల మైపాల్ రెడ్డి ,కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

# గణేష్ మండపం వద్ద అన్నదాన ం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త**



మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రంలో దాశరథి సెంటర్ సమీపంలోని వినాయక మండపం వద్ద వినాయక కమిటీ ఆధ్వర్యంలో వినాయకుడికి పూజ నిర్వహించి నైవేద్యం సమర్పించి అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన గ్రామస్తులు,మహిళలు, వృద్ధులు,చిన్నపిల్లలు అన్నదానం కార్యక్రమంలో పాల్గొని ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వినాయక మండప కమిటీ సభ్యులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

వినాయక నవరాత్రుల అనంతరం శోభయాత్ర నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రజలందరూ సమన్వయంతో శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం సమీపంలోని గోదావరి వంతెన వద్ద నిమజ్జన ఏర్పాట్లను ఇందారం పంచాయతీ కార్యదర్శి సుమన్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గణేష్ శోభాయాత్ర కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో రూట్ మ్యాప్ రూపొందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన గణేష్ మండళ్ల వివరాలను నమోదు చేయడం జరిగిందని, తదనగుణంగా రూపొందించిన రూట్ మ్యాప్ ను ఆయా మండళ్ల నిర్వాహకులు అనుసరించాలని సూచించారు. నిమజ్జన ప్రదేశాలలో విద్యుత్, మత్స్యశాఖ, పోలీస్, రెవెన్యూ సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరిగే విధంగా మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందని, భద్రత దృష్ట్యా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం, నిమజ్జన ప్రదేశాలలో క్రేన్, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
06-09-2025


# తరగతి గదిలో విద్యార్థుల తలరాతలు మార్చేది గురువులే

**"విశ్వాన్ని విజ్ఞాన అందించేది గురువులే కదా**
**రాజకీయ నాయకులైన..**
**ఉన్నత స్థాయి అధికారులకైనా తీర్చిదిద్దింది**
**నాటి గురువులే కదా!**
**విద్యార్థిని, విద్యార్థులను తీర్చిదిద్దడంలో**
**ఉపాధ్యాయుల పాత్ర కీలకంగా మారాలి**
**భువనగిరి శాసనసభ్యులు**
**కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిలుపు**



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి

తల్లిదండ్రుల కంటే విద్యార్థుల విద్యార్థుల గురించి గురువులకే ఎక్కువ తెలుసు. వారి తెలివితేటలు, ఆలోచనల గురించి గురువులకే పూర్తి అవగాహన కలిగి ఉంటుంది. విద్యార్థిని విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ తగ్గిన, వారి మనసు పక్క దారి పడుతున్న ముందుగా గమనించి సరైన దారిలో ఉంచడానికి ప్రయత్నించేది గురువులే. అందుకే ఆచార్యదేవోభవ అంటూ విద్యాబుద్ధులు నేర్పిస్తూ ఉన్న వారు దైవ సమానులే అంటూ భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. అందుకోసం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చి దిద్దేందుకు అహర్నిశలు కృషిచేసి యాదాద్రి భువనగిరి జిల్లాకు గొప్ప పేరు తేవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం యాదాద్రి కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఉపాధ్యాయుల దినోత్సవం, దివంగత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకోసం, విద్యారంగాన్నీ బలోపేతం చేసేందుకు, విద్యార్థుల విద్యార్థుల సంక్షేమానికి పెద్ద పీట వేసేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నదన్నారు. సమాజంలో పవిత్రమైన స్థానం ఉపాధ్యాయులదని ఆయన కొనియాడారు. జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల దినోత్సవ సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించే బాధ్యత గురువులపై ఉందని, అలాంటి గురువులు సమాజంలో గొప్పవారని అన్నారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి, జిల్లాను ఉత్తమ స్థానంలో నిలబెట్టాలని అన్నారు. టీచర్లు చాలా అద్భుతంగా పాఠాలు విద్యార్థులకు బోధిస్తున్నారు అన్నారు పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రంలో 7వ స్థానం సాధించడంలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల కృషిని అభినందనీయమన్నారు. ఈ సంవత్సరం మొదటి మూడు స్థానాల లోపు ఉండేలా ప్రయత్నం చేయాలని కోరారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ సమాజంలో పవిత్రమైన స్థానం ఉపాధ్యాయులదని ఆయన కొనియాడారు. ఈరోజు ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానం పొందుతున్న వారి బాధ్యత మరింత పెరిగిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అన్నారు. జిల్లాలో ఉన్న ఉపాధ్యాయులు క్రమశిక్షణతో, అంకిత భావంతో పనిచేసి విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. అనంతరం 50 మంది ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను పురస్కారాలు, మెమెంటో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీ జె ఏ సీ ఛైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, విద్యా శాఖ ఏ.డి.ఎన్.ప్రశాంత్ రెడ్డి, సెక్టోరియల్ అధికారులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మళ్లీ నేనే సిఎం..

(మొదటి పేజీ తరువాయి)..

ఈ కార్యక్రమంలో మంత్రు లు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి, ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి మా ట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో టీచర్లదే కీలక పాత్ర అని సిఎం అన్నారు. ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని ఉపాధ్యాయులు చేరవేశారని గుర్తు చేశారు. ఆనాడు టీచర్లు జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించేలా చేశారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు సమస్యలు ఏళ్ల తరబడి పరిష్కారం కాలేదని అన్నారు. పదేళ్లలో విద్యాశాఖ అస్తవ్యస్తమైందని, ఈ శాఖలో సమస్యలు అర్థం చేసుకుని పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. పదేళ్లుగా టీచర్ల బదిలీలు జరగలేదని, 2017 నుంచి టీచర్ల నియామకాలు జరగలేదని చెప్పారు. తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కేవలం 55 రోజుల్లో 11 వేల టీచర్ల నియామకాలు పూర్తి చేశామని గుర్తు చేశారు. డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్న ఆలోచన ఆనాటి పాలకులకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. విద్యను లాభసాటి వ్యాపారంగా మార్చుకుని ఆధిపత్యం చెలాయించాలని ఆనాటి పాలకులు ప్రయత్నించారని ఆరోపించారు. ప్రొఫెసర్లను నియమించకుండా యూనివర్శిటీలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఉస్మానియా, కాకతీయ వైభవాన్ని కోల్పోయే పరిస్థితి ఆనాడు తీసుకొచ్చారని అన్నారు. చాలా చోట్ల కెజి టు పిజి వరకు ఉచిత విద్య అందడం లేదని, విద్యార్థులకు గత ప్రభుత్వం సరైన ఆహారం అందించలేదని ఆక్షేపించారు. విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని పేర్కొన్నారు. గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా వర్సిటీ మూతపడే పరిస్థితికి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ సంఘాలు ఎప్పుడు వచ్చినా సమస్యలు విని పరిష్కరించే ప్రయత్నం చేశామని చెప్పారు. ఎక్కడైనా కొంత ఆలస్యం కావచ్చు కానీ సమస్య పరిష్కరించకుండా ఉండలేదని, తెలంగాణ పునర్నిర్మాణంలో టీచర్ల సేవలు అవసరం అని వ్యాఖ్యానించారు. అత్యంత వివాదాస్పదమైన విద్యాశాఖను తీసుకోవద్దని తనకు కొందరు సూచించారని, అయినా సరే స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతిసమస్యను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. పదేళ్లుగా ఉన్న సమస్యలను పరిష్కరించేందుకే విద్యాశాఖను తన వద్ద పెట్టుకున్నానని తెలిపారు. తెలంగాణకు నూతన విద్యావిధానం కావాలని సిఎం పేర్కొన్నారు. అందుకే ఎడ్యుకేషన్ పాలసీని రూపొందించేందుకు ఒక కమిటీని నియమించామని అన్నారు. పేద పిల్లల జీవితాలను మార్చేలా విద్యావిధానం ఉండాలని చెప్పారు. పునాది బలంగా ఉన్నప్పుడే ఎన్ని అంతస్తులైనా కట్టొచ్చు అని, విద్య విషయంలోనూ పునాది బలంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని వ్యాఖ్యానించారు.

విద్యాభివృద్ధికి టీచర్లు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తా : ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నామని, ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లకంటే నాణ్యమైన విద్య అందస్తామని ప్రతిజ్ఞ చేద్దామని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఏటా 200 మంది టీచర్లను విదేశాలకు పంపి అక్కడి విద్యావిధానం అధ్యయనం చేసేలా ప్రోత్సహిస్తామని ప్రకటించారు. విద్యాభివృద్ధి కోసం టీచర్లు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తానని వెల్లడించారు.

## గణేష్ మండపంలో ప్రత్యేక పూజలు..

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండలం కేంద్రంలోని చేపల సొసైటీ రోడ్ లో గల గణేష్ మండపంలో ప్రత్యేక పూజలు. శుక్రవారం రోజు నవరాత్రులతో పాటు విశేష పూజలు . కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్, అబ్దుల్ మజీద్ , వడ్రానపు రామయ్య ,తూము కిట్టయ్య, గొప్ప శివ తేనె శ్రీను ,తూము శ్రీను ,బిక్షం తిరుపతిరావు, కొల్లిపాక వెంకటి గ,ణేష్ ఉత్సవ కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

## ముస్లిం ఐక్య సంఘం జిల్లా స్థాయి ధార్మిక సభను జయప్రదం చేయండి

**మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా**



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

ముస్లిం ఐక్య సంఘం –తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్ష ,ఉపాధ్యక్షులు షేక్ ముజాహిద్, హుస్సేన్ సాహెబ్ (కాంట్రాక్టర్ ) వారి ఆధ్వర్యంలో ఈనెల 20వ తారీఖున భక్త రామదాసు కళాక్షేత్రం నందు నిర్వహించే జిల్లా స్థాయి గొప్ప ధార్మిక సభ యొక్క పోస్టర్లను, కరపత్రాలను బోనకల్ మండల కమిటీ అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా శుక్రవారం బోనకల్ కొత్త మసీదు నందు శుక్రవారం నమాజ్ తర్వాత ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20వ తారీఖున ఖమ్మంలో భక్త రామదాసు కళాక్షేత్రం నందు ప్రవక్త మహమ్మద్ జీవిత సందేశం మానవాళికి అనే అంశంపై గొప్ప ధార్మిక సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధార్మిక సభకు ముఖ్య అతిథులుగా హజ్రత్ మౌలానా ముహిబుల్లా సాహెబ్ నద్వి ,ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర రాంపూర్ పార్లమెంట్ సభ్యులు ,షాహి ఇమామ్ పంజాబ్ హజరత్ మౌలానా మహమ్మద్ ఉస్మాన్ సాహెబ్ రహ్మాని లుధియాన్వి వస్తున్నట్లు తెలిపారు. ఈ ధార్మిక సభను ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మౌలాలి , మజీద్ కమిటీ సభ్యులు దస్తగిరి మత పెద్దలు హుస్సేన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం బిక్కనూరు మండలం రాగట్లపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. లబ్ధిదారులు సకాలంలో ఇంటి నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**హాజరైన తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్**



టైమ్స్ అఫ్ వార్త-కామారెడ్డి/బిక్కనూర్

కామారెడ్డి పట్టణ కేంద్రంలోని లిటిల్ స్కాలర్ హైస్కూల్లో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ పున్న రాజేశ్వర్ ఆధ్వర్యంలో లిటిల్ స్కాలర్స్ హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. సర్వేపల్లి రాధాకృష్ణ గారు భారతదేశానికి రెండవ రాష్ట్రపతిగా, మొదటి ఉప రాష్ట్రపతిగా, రాజకీయవేత్తగా తత్వవేత్తగా ఎన్నో సేవలు అందించారు. దేశ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులే. ఉపాధ్యాయులు మీ సేవలు ఉన్నతమైనవి విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆయన కోరారు. కామారెడ్డి జిల్లాలోని ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందజేశారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న వారిలో నర్సిములు, స్వామి, శోభారాణి, జమున, అనిల్ ,సుజాత ప్రవీణ్ ,శ్రీధర్, రాజు, రవి, జ్యోతి శ్రీ, యాదగిరి, శైలజ, రేఖ, కృష్ణ ప్రసాద్, రాజయ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ బొర్రా జ్ఞానేశ్వర్, పున్న రాజేశ్వర్, గజ్జల బిక్షపతి, నంద రమేష్, సజ్జన రమేష్, కరాటే రమేష్, దేవుని సూర్యప్రసాద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయ సారీస్ వారి 3వ బ్రాంచ్‌ను ప్రారంభించిన రోజాదేవి రంగారావు..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లో విజయ సారీస్ ప్రోప్రైటర్ విజయ ఆహ్వానం మేరకు వివేకానంద నగర్ కాలనీ లో విజయ సారిస్ మూడవ బ్రాంచ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిలుగా హాజరైన చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, భారతి నగర్ కార్పొరేటర్, సింధు ఆదర్శ్ రెడ్డి, వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు. ఈ సందర్భంగా విజయ సారీస్ వారు మహిళా కార్పొరేటర్ల కు ఘన స్వాగతం పలికి సన్మానించారు...ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజాదేవి రంగారావు మాట్లాడుతూ ఈ కొత్త బ్రాంచ్ ప్రజలకు మరింత సౌకర్యాలను అందించి, విజయవంతం కావాలని, విజయ సారీస్ వారికి అభినందనలు తెలిపారు...

## కేపిహెచ్ బి లో హెూటల్ పద్మా విలాస్‌ను ప్రారంభించిన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి

**కార్యక్రమం లో పాల్గొన్న జీవీఆర్, శివ చౌదరి**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లోని కూకట్ పల్లి నియోజకవర్గం హౌసింగ్ బోర్డు లో నూతనంగా నిర్మించిన హెూటల్ పద్మా విలాస్ ను యాజమాన్యం ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఉపాధ్యక్షులు జహీరాబాద్ పార్లమెంటు ఇంచార్జి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి బండి రమేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కలవెంకటేశ్వరరావు, గాదె శివ చౌదరి , తదితరులు పాల్గొన్నారు...



## వినాయక భక్త బృందం ఏర్పాటు చేసిన గణ నాధునికి 50 వసంతాలు పూర్తి..

**ప్రత్యేక పూజలు చేసిన బండి రమేష్, జీవీఆర్**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

50 సంవత్సరాలు పూర్తిచేసుకున్న కూకట్ పల్లి వినాయక భక్త బృందం ఏర్పాటు చేసిన గణనాదుడికి ప్రత్యేక పూజలు చేసి లాంభోదరుడి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరపై ఉండాలని ఆకాంక్షించిన టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి వినాయక భక్త బృందం చైర్మన్ నాయినేని సూర్యప్రకాష్ రావు, కోశాధికారి అర్షనపల్లి సూర్యారావు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మేకల సుదర్శన్, పాపారావు, తదితరులు పాల్గొన్నారు..

## స్పిరిట్ (ఈజ్ నాట్ వన్) సినిమా పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కృష్ణా రావు

**నిర్మాత రైతు నర్సమ్మ వెంకటేశ్వర్లు ను అభినందించిన కృష్ణా రావు**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



'సరికొత్త కథతో తెరకెక్కిన సినిమా స్పిరిట్ హర్రర్ జోనర్లో మంచి కథాంశంతో ఈ సినిమా తెరకెక్కింది. అందులోనూ ఒక సాధారణ రైతు మహిళ ధైర్యం చేసి తను చిన్ననాటి కలని నెరవేరుచ్చకుంటూ తన జీవనాధారమైన పశువుల్ని, పొలాన్ని కూడా అమ్మి తీసింది అంటే ఆమె పట్టుదలను అభినందించ తగ్గ విషయం అని ఎమ్మెల్యే అన్నారు. స్పిరిట్ మూవీ పోస్టర్ని లాంచ్ చేసిన మాధవరం నరసమ్మ వెంకటేశ్వర్లు కు అభినందనలు తెలుపారు. సినీ ప్రేక్షకులు ఈ సినిమాను చూసి ఆదరించాలని అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ప్రొడ్యూసర్ రైతు నరసమ్మ మాట్లాడుతూ 8త్ వండర్ సినిమాస్ లో మేము తీసిన స్పిరిట్ (ఈజ్ నాట్ వన్)' సినిమా సెన్సార్ కూడా పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది. సెప్టెంబర్ 26న లేదా అక్టోబర్ లేదా 3 న ఈ సినిమాను విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్తూ ఈ సినిమాలో. రవిబాబు, సత్యప్రకాష్ చిత్రం శ్రీను, ప్రధాన పాత్రలో నటించారు చెప్తూ సినిమాకు దర్శకత్వం సిహెచ్. వెంకట రవీంద్రనాథ్ ఎంఎస్., సంగీతం సంతోష్ కావల, సినిమాటోగ్రఫీ పి.భర్త రాజు కమల్, ఎడిటర్ కెవి. పాపారావు వ్యవహరిస్తున్నారు అని చెప్పారు..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
06-09-2025


# ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడల ప్రోత్సాహం..

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
### క్లస్టర్, మండల స్థాయిలో క్రీడా పోటీల నిర్వహణకు ప్రణాళిక
### క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచే విద్యార్థులకు స్టేడియంలో ప్రత్యేక శిక్షణ
### ఖమ్మం జిల్లాలో మంచి స్పోర్ట్స్ కల్చర్ వచ్చేలా కృషి



**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడల ప్రోత్సాహానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పాఠశాలలో క్రీడల నిర్వహణపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిఈటి, కోచ్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పాఠశాలల్లో చదువుపై అధికంగా దృష్టి సారించడం వల్ల క్రీడలు ఆడటం పట్ల విద్యార్థులకు కొంత ఆసక్తి తగ్గిందని అన్నారు. విద్యార్థులు ఫిజికల్ ఫిట్నెస్ తో ఉండటం, క్రీడలు ఆడటం చాలా కీలకమని అన్నారు. జిల్లాలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ప్రతి ఒక్క విద్యార్థికి వారానికి 150 నిమిషాలు ఫిజికల్ యాక్టివిటీ తప్పని సరిగా చేసేలా చూడాలని అన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులతో ఫిజికల్ యాక్టివిటీ, క్రీడలకు సంబంధించి రికార్డు మెయింటైన్ చేయాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు క్రికెట్ కిట్లు, వాలీబాల్ కిట్లు, డంబెల్స్, ఇతర క్రీడా పరికరాలను పంపిణీ చేశామని అన్నారు. పాఠశాలల్లో ఉన్న ఖాళీ స్థలం, గ్రౌండ్ లెవెలింగ్ స్థానిక సంస్థల సహకారంతో చేపట్టాలని అన్నారు. విద్యార్థులు రెగ్యులర్ గా క్రీడలు ఆడితే చదువులో కూడా బాగా శ్రద్ధ పెట్టే అవకాశం ఉంటుందని అన్నారు. జిల్లాలో క్లస్టర్, మండల స్థాయిలలో క్రీడా పోటీల నిర్వహణకు ప్రణాళికలు తయారు చేయాలని, పిల్లల మధ్యలో స్నేహ పూర్వక పోటీ పెరిగేలా చూడాలని, ప్రతి విద్యార్థికి క్రీడా స్ఫూర్తి అందాలని అన్నారు. క్రీడా పోటీలలో మంచి నైపుణ్యం ప్రదర్శిస్తున్న విద్యార్థులను ఎంపిక చేసి జిల్లా స్టేడియంలో ప్రత్యేక శిక్షణ అందించి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు పంపాలని అన్నారు. మన జిల్లాలో విద్యార్థుల మధ్య స్పోర్ట్స్ కల్చర్ వచ్చేలా కృషి చేయాలని అన్నారు. పాఠశాల కరికులంలో క్రీడలు భాగస్వామ్యం అయ్యేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తరగతుల వారీగా క్రీడల నిర్వహణకు టైం టేబుల్ తయారు చేయాలని, ప్రతి పాఠశాలలో స్పోర్ట్స్ కమిటీ ఏర్పాటుకు మార్గదర్శకాలు సిద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా క్రీడా శాఖాధికారి సునీల్ రెడ్డి, పి.డి.లు, పి.ఈ.టీలు, స్పోర్ట్స్ స్టేడియం కోచ్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మూడు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి)..




స్కూల్స్‌ను సందర్శించి వాటికి అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వాలని డిప్యూటీ సీఎం కోరారు. అవి ప్రారంభ దశలో ఉన్నందున ఇప్పుడు ఐఎస్‌బీ నుంచి సూచనలు అందితే, రాష్ట్ర భవిష్యత్‌కు ప్రయోజనకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఐఎస్‌బీ విద్యార్థులు గొప్ప అదష్టవంతులని, ఒక్కో తరగతి గది రూ.1.50 కోట్ల నుంచి రూ.రెండు కోట్ల వరకు వెచ్చించి నిర్మించారన్నారు. తాను ఒకటి నుంచి ఐదో తరగతి వరకు సింగిల్ టీచర్ ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియంలో చదువుకున్నానని, రాసుకునేందుకు పలకలు కూడా లేకపోవడంతో గురువులు ఇసుకపైనే అక్షరాలు దిద్దించిన సందర్భాన్ని డిప్యూటీ సీఎం గుర్తుచేసుకున్నారు. గురుపూజ దినోత్సవం రోజు ఐఎస్‌బీ వంటి గొప్ప విద్యాలయంలో ఎగ్జిక్యూటివ్ సెంటర్ ప్రారంభించుకోవడం అభినందనీయమన్నారు. విద్య అనేది కేవలం ప్రొఫెషనల్స్ తయారు చేయడమే కాకుండా, సమాజం కోసం, మానవత్వం కోసం నాయకులను తీర్చిదిద్దాలన్నది తమ ప్రజా ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. ఈ సెంటర్ భవిష్యత్ తరాలకు దిక్సూచిగా ఉండాలని ఆకాంక్షించారు. స్కిల్ యూనివర్సిటీ శాశ్వత కాంపస్ ఫ్యూచర్ సిటీలో ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో మోతిలాల్ ఓస్వాల్ డీన్ మదన్ పిల్లుట్ల, ప్రభాత్ సిన్హా, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# 7న కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

### యువజన కాంగ్రెస్ నారాయణపూర్ మండల ఉపాధ్యక్షులు గుజ్జరి శ్రవణ్ కుమార్

**టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత**



కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 7వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుంచి జెడ్పీహెచ్ఎస్ రంగనంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నారు. కంటి శుక్లాల ఆపరేషన్ అవసరమున్న వారికి సోమవారం టెస్టులు చేసి హైదరాబాద్‌లో ఆపరేషన్ చేయిస్తారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గుజ్జరి శ్రవణ్‌కుమార్ కోరారు.

# 'కాళేశ్వరం' అవినీతి సిబిఐ తేల్చేనా?

మొదటి పేజీ తరువాయి)..

విచారణ జరుగుతుంది కానీ కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతికి పాల్పడినట్లు వస్తున్న ఆరోపణల అధికారులందరూ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన వారే. అందుకోసం సెక్షన్ ఫైవ్ కింద కేంద్రం ఇప్పటికే విస్తృత అధికారులు ఉన్నప్పటికీ. కేంద్ర హోమ్ మినిస్టర్ నుండి అనుమతుల పొంది విచారణ జరిపే ఆస్కారం ఉన్నట్లు విశ్లేషకులు వివరిస్తున్నారు. ఇప్పటివరకు ఈ ప్రాజెక్టులో చోటు చేసుకున్న అవినీతి పై 2019 నుండి 2025 వరకు విచారణ జరిపిన సంస్థలన్నీ ప్రధానంగా డిజైన్లలో లోపాలు, అనుమ తుల ఉలంఘనలు, ఫైనాన్స్ ఇర్రెగ్యులారీటీలు చోటు చేసుకున్నా యంటూ గుర్తించినయే తప్ప, ప్రాజెక్టు సంబంధించిన ఇరిగేషన్ అధికారులు పాల్పడ్డ అవినీతి పై నేరుగా నిర్ధారణ చేసి రిపోర్టులు ఇవ్వలేదు. అందుకోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పష్టమైన అవినీతి విచారణ కోసం కేంద్ర సంస్థ అయిన సిబిఐ కి అప్పజెప్తూ నిర్ణయం తీసుకుంది. సిబిఐ కొన్ని కేసుల్లో హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాలతో రాష్ట్రంలో సెక్షన్ 5 నోటిఫికేషన్ లేకుండనే నేరుగా విచారణ జరిపే ఆస్కారం ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టుల అవినీతి జరిగిందన్న అనుమా నమే తప్ప అధికారికంగా నిర్ధారణ లేకపోవడంతో ప్రభుత్వ ప్రజా ధనం దుర్వినియోగం అయిందన్న అను మానాలు బలంగా ఉండటంతో ప్రభుత్వం ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు సిబిఐ విచారణ ద్వారా తేటతెల్లమవుతుందని పరిశీలకులు భావిస్తు న్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదేశించిన సిబిఐ విచారణ జరిపి టిఆర్ఎస్ ప్రభుత్వంలో పని చేసిన అధికారులు రాజకీ య నాయకుల అవినీతి వెలికితిస్తే రేవంత్ రెడ్డి పేరు చిరస్థాయిలో చరిత్రలో




నిలిచిపోయే ఆస్కారం ఉందని సేఫ్లాజిస్టులు అభిప్రాయపడుతున్నారు. హై కోర్ట్, సుప్రీంకోర్టు, రాజకీయాలు అడ్డుపడకుంటే సిబిఐ త్వరలోనే కాళేశ్వరం ప్రాజెక్టులో చోటు చేసుకున్న అవినీతిని వెలికితీసే ఆస్కారం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# ట్రిబుల్ ఆర్ తక్షణమే రద్దు చేయా

**టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత**



పుట్టపాక ట్రిబుల్ ఆర్ (ఆర్ ఆర్ ఆర్) పేరుతో ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్ట్ రైతు బతుకుపై కత్తి పెట్టినట్టే అని బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు ఆడెపు సురేష్ కుమార్ అన్నారు. రైతుల భూములు, చెరువులు, వాగులు, కుంటలను బుల్డోజ్ చేయడం నిర్దాక్షిణ్య దాడి తప్ప మరేదీ కాదన్నారు. రైతు సమ్మతి లేకుండా ఒక్క గజం భూమి తాకరాదని హెచ్చరిస్తూ, ట్రిబుల్ ఆర్ ప్రాజెక్ట్ తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతు హక్కులు, పల్లె జీవనాధారం కాపాడే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు.

# జై జై గణేశా... బై బై గణేశా...





గణపతి శోభాయాత్రలో ముదిరాజ్ కుల సంఘం సభ్యులు

### కన్నుల పండువగ గణపతి నిమజ్జన శోభాయాత్ర
### ముగిసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు

**వర్ధన్నపేట,సెప్టెంబర్05,టైమ్స్‌ఆఫ్ వార్త:**
వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో శుక్రవారం గణనాధుని నిమజ్జన శోభాయాత్ర కన్నుల పండువగా అంగరంగ వైభవంగా జరిగింది. గత తొమ్మిది రోజులుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలలో గణేశుడు నిత్యం పూజలందుకొని శుక్రవారం పదవ రోజు గంగమ్మ తల్లి చెంతకు చేరాడు. ఈ సందర్భంగా గణేష్ మహరాజ్ వివిధ వాహనాలపై అందంగా ముస్తాబై భక్తులకు దర్శనం ఇస్తూ, గ్రామస్తులను ఆశీర్వదిస్తూ గ్రామంలోని పుర వీధుల నుండి పయనిస్తూ అంగరంగ వైభవంగా బయలెల్లి తల్లి గంగమ్మ ఒడిలోకి చేరాడు. ముదిరాజ్ కుల సంఘం, శ్రీ రాం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణనాధుని శోభాయాత్ర కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల పెద్దలు సుంకరి సాంబయ్య, పిట్టల భాస్కర్, పిట్టల కుమారస్వామి, మట్టపల్లి సుభాష్, సుంకరి స్వామి, సుంకరి బిక్షపతి, ప్రశాంత్, పోలబోయిన సదానందం, ప్రభాకర్, కుమ్మం రాములు, కుమార్, దేవేందర్, సంపత్, వీరస్వామి,



గణపతి శోభాయాత్రలో శ్రీ రాం యూత్ కమిటీ సభ్యులు

బాబు, ఉప్పలయ్య, కొమురయ్య, సాయి కుమార్, నాగయ్య, రాజు, శ్రీ రాం యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పిట్టల రాజు, ఇట్టబోయిన సాంబయ్య, గుర్రాల శ్రవణ్, సుంకరి రాజు, కుమారస్వామి, విక్రమ్, దినేష్, సతీష్, సందీప్, సురేష్, రాజేందర్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిఎస్టి స్లాబ్ తగ్గించినందుకు నరేంద్ర మోడీ ఫోటోకు పాలాభిషేకం..

### పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక




**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**

మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సామాన్య మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని జీఎస్టీ స్లాబ్స్ ను తగ్గించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ నరేంద్ర మోడీ ఫోటోకు పాలాభిషేకం నిర్వహించారు జీఎస్టీ స్లాబ్ తగ్గించడం వలన దేశవ్యాప్తంగా అనేకమంది పేద మధ్య తరగతి వర్గాలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి పార్టీ నాయకులు తాళ్లూరి సురేష్, జంపాల రవి, మందపల్లి పాపారావు, ఏనుగు సుమన్, బాబు, మరీదు పరశురాం, సురేష్ , దొంతబోయిన వెంకట్రావు, బెజవాడ నాగరాజు, మామిళ్ళ కోటేశ్వరరావు ,బోయినపల్లి గోపాల్ బంధం నాగేశ్వరరావు , తదితరులు పాల్గొన్నారు.

# వ్యభిచారం కేసు.. ప్రముఖ హీరోయిన్ అనుష్క అరెస్ట్

ముంబై: బెంగాలీ నటి అనుష్క మోనీ మోహన్ దాస్(41) సినీ పరిశ్రమలో సినిమాలతో పాటు పలు టివి సీరియల్స్‌లో కూడా నటించి గుర్తింపు పొందింది. తాజాగా ఆమెను మహారాష్ట్రలోని ఠాణే పోలీసులు అరెస్ట్ చేశారు. కొంత యువతులతో కలిసి వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారెం అందించింది. ఈ నేపథ్యంలో పక్కా ప్రణాళిక ప్రకారం ఆమెను అరెస్ట్ చేశారు. అలాగే వ్యభిచార కూపంలో చిక్కుకున్న మరో ఇద్దరు హీరోయిన్లను కూడా రక్షించారు. మొదట పోలీసులే కస్టమర్ల రూపంలో అనుష్క మోనీని సంప్రదించారు. ఒక మాల్‌లో ఆమె డబ్బు తీసుకుంటుండగా.. రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆమెపై ఐపిసి సెక్షన్ 143(3) కింద, మానవ అక్రమ రవాణా, అనైతిక ట్రాఫిక్ (నివారణ) చట్టం కింద కేసు నమోదు చేశారు. రక్షింపబడిన మహిళలను షెల్టర్ హోమ్‌కు పోలీసులు తరలించారు.

# బిసి రిజర్వేషన్ల తరువాతే స్థానిక సమరం

హైదరాబాద్: 'సిఎం రేవంత్‌రెడ్డే మ ళ్లీ ముఖ్యమంత్రి అవుతారు..' అని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. అయితే ఎమ్మెల్యేలు కోరుకుంటేనే అని ఆయన చిన్న ట్విస్ట్ ఇచ్చారు. శుక్రవారం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ పలు విషయాలు చెప్పారు. మా జోడి బాగుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే వచ్చే సార్వత్రిక ఎన్నికలకు వెళతామని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లోనూ ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆ యన ధీమాగా చెప్పారు. తనకు మంత్రి పదవి ఇస్తామంటే వద్దన్నాన ని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే డి. నాగేందర్ సభ్యత్వం గురించి ప్ర శ్నించగా, నాగేందర్ తన పదవికి రాజీనామా చేసి తిరిగి పోటీ చేయాలన్న ఆసక్తితో ఉన్నారని ఆయన చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై సిబిఐ విచారణ మినహా మరో మార్గం లేదని ఆయన తెలిపారు. సిబిఐలో కొన్ని లొసుగులు ఉన్నాయని, అయితే సిబిఐ కాకుండా, రాష్ట్ర విచారణ సంస్థతో విచారణ చేయిస్తే ప్రతిపక్షంపై కక్ష కట్టారని తమను బద్నాం చేస్తారని ఆయన మరో ప్రశ్నకు సమాధానంగా అన్నారు. సిబిఐ నిష్పక్షపాతంగా వ్యవహారిస్తుందని ఆశిస్తున్నానని ఆయన తెలిపారు. ఇంత కాలం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని ఆరోపించిన బిజెపి నాయకులు, కేంద్ర మంత్రులు జి. కిషన్‌రెడ్డి, బండ్ సంజయ్ చొరవ తీసుకుని త్వరితగతిన విచారణ పూర్తయి నివేదిక వచ్చేలా చూడాలని ఆయన సూచించారు.

కెసిఆర్ కుటుంబం డ్రామా : కాళేశ్వరం కమిషన్ నివేదికపై సిబిఐ విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో ప్రజల దృష్టిని మరల్చేందుకు కెసిఆర్ కుటుంబం నాటకం చేస్తున్నదన్న అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశారు. ప్రజలను నమ్మించే అలవాటు మొదటి నుంచీ కెసిఆర్ కుటుంబానికి ఉందన్నారు. మాజీ మంత్రి టి. హరీష్ రావు, మాజీ ఎంపి సంతోష్ కుమార్ ఎలా దోచుకున్నారో కవిత చెప్పి మంచి పని చేశారని అన్నారు. కవితను తమ పార్టీలో చేర్చుకోబోమని ఆయన తెలిపారు. పార్టీ అధిష్టానం సంకేతాలతోనే తాను చెబుతున్నానని ఆయన మరో ప్రశ్నకు సమాధానంగా అన్నారు.

రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు : బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక ఎన్నికలకు వెళ్ళాలన్న ఆలోచనతో ఉన్నామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ప్రజల కోణంలో ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సిందిగా గవర్నర్‌ను కోరామని ఆయన చెప్పారు. సామాజిక న్యాయం తమ పార్టీ మూల సిద్ధాంతమని అన్నారు. నాకు కులమంటే అభిమానమే కానీ కుల పిచ్చి లేదన్నారు. బిసి డిక్లరేషన్ ప్రకటించిన తనకే పిసిసి చీఫ్‌గా బాధ్యత రావడం సంతోషంగా ఉందని, అదృష్టంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు. గాంధీ భవన్‌లో మంత్రులు, కార్పొరేషన్ల

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999